జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :352 | పేజీలు 8 | వెల : 5 | బుధవారం 10 సెప్టెంబర్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి
పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## హిమాచల్ వరద ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే

### తోణ సాయంగా 1500 కోట్లు ప్రకటించిన ప్రధాని

న్యూఢిల్లీ: భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్ కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ.1500 కోట్ల సాయం ప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోదీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్ శుక్లా తదితరులతో సమావేశమయ్యారు. సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటామని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వరద నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ లో పర్యటించాయి.



## రాధాకృష్ణన్‌కు చంద్రబాబు, పవన్ అభినందనలు

అమరావతి: భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికై-నసీపీ రాధాకృష్ణన్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. జాతికి సేవ చేసేందుకు వచ్చిన అవకాశంలో ఆయన విజయం సాధిస్తారని నమ్ముతున్నట్లు సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక విలువలను కాపాడటంలో ఆయనకు ఉన్న అపారమైన అనుభవం ఉపయోగపడుతుందని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. భారత ఉపరాష్ట్రపతిగా ఎన్ని-కై-నందుకు సి.పి.రాధాకృష్ణన్ కు ఏపీ విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆయన అపార అనుభవం, రాజనీతిజ్ఞత, ప్రజా సేవ పట్ల నిబద్ధత మన దేశాన్ని ఎంతో సుసంపన్నం చేస్తాయన్నారు. జ్ఞానం, గౌరవంతో ప్రజలకు సేవ చేయడంలో ఆయన గొప్ప విజయం సాధించాలని కోరుకుంటు-న్నట్లు- నారా లోకేష్ తెలిపారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. ఆయన అపార అనుభవంతో దేశానికి సేవ చేస్తారని అన్నారు.



2లో..

## గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి

కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించండి

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం

## గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి



2లో..

హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి

నిరుద్యోగులకు న్యాయం చేయాలి

హైకోర్టు తీర్పును స్వాగతించిన కెటిఆర్

## ప్రజాసంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పాలన

జగన్ ప్యాలెస్ నుంచి బయటకు వస్తే మంచిది

నేటి అనంత సభ ఏర్పాట్లు పరిశీలించిన అనిత

సీమలో వైకాపా కనుమరుగేనన్న కేశవ్



2లో..

## ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఘన విజయం



దిల్లీ: ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపొందారు. మొత్తం 781 మంది సభ్యులకుగాను 767 మంది పార్లమెంట్ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. భారత రాష్ట్ర సమితి, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు ఓటు వేయలేదు. ఉప రాష్ట్రపతి అభ్యర్థులుగా ఎన్డీయే తరపున సీపీ రాధా కృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీ చేశారు. ఉపరాష్ట్రపతి కోటా విజయానికి కావాల్సిన ఓట్లు 377 కాగా.. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు, సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. 14 మంది ఎంపీలు గైర్హాజరయ్యారు. పోలైన మొత్తం ఓట్లలో 15 చెల్లనివిగా గుర్తించారు. దీంతో 152 ఓట్ల మెజార్టీతో రాధాకృష్ణన్ గెలుపొందినట్లు రాజ్యసభ సెక్రటరీ ప్రకటించారు. పార్లమెంట్ నూతన భవనంలోని 'ఎఫ్-101 వసుధ'లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. భారత 17వ ఉప రాష్ట్రపతిగా ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్ను స్వామి రాధాకృష్ణన్. 1957 అక్టోబరు 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో ఆయన జన్మించారు. తమిళనాడు నుంచి ఉప రాష్ట్రపతి పీఠం అధిష్ఠించనున్న మూడో వ్యక్తిగా రాధాకృష్ణన్ గుర్తింపు పొందారు.



## వైకాపా దుష్ప్రచారంపై రైతులు ఆందోళన చెందొద్దు

శ్రీకాకుళం: రాష్ట్రంలో యూరియా కొరత లేకపోయినా వైకాపా నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మి రైతులు ఆందోళన చెందొద్దని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం తండేవలస గ్రామంలో సోమవారం రైతులకు యూరియా సరఫరా కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'ఎకరా వరికి మూడు దశల్లో యూరియా 25 కిలోల చొప్పున అవసరం. ఇప్పటికే చాలా జిల్లాల్లో మొదటి దశ పూర్తయి రెండో దశకు వచ్చింది. అవసరం మేరకు యూరియా సరఫరా చేశాం. వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు, మూడు దశలతో పాటు రబీ సాగుకు అందుబాటులో ఉండదని భావించి వరుస కట్టి తెచ్చుకుంటున్నారు. శాస్త్రీయ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నెల వారీగా ఎరువులు, యూరియా పంపుతుంది. ప్రస్తుతం ఎక్కడా కొరత లేదు. రబీకి సంబంధించి రాష్ట్రానికి 9.50 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు కేటాయించడానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రబీ అవసరాలకు రైతులు ముందస్తుగా నిల్వ చేసుకుంటే తోటివారికి ఇబ్బందులు ఎదురవుతాయి. యూరియా 70% మార్క్‌ఫెడ్, 30% ప్రైవేటు డీలర్లు విక్రయించేలా ఏర్పాట్లు చేసిన ఏకైక రాష్ట్రం ఏపీ. అన్నదాతలు నానో ఎరువు వినియోగంపై దృష్టి సారించాలి. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఉల్లి దిగుబడి ముందుగానే వచ్చింది. రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేస్తోంది.

## ఎపిలో పిడుగులతో కూడిన వర్షం



అమరావతి: ఉపరితల ఆవర్తన ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజులపాటు- పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయిన వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవి ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలు చోట్ల ఈ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మిగతా జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ స్పందించారు. పిడుగుపాటు-, భారీ వర్షాలు నేపథ్యంలో గురువారం నుంచి మత్స్యకారులు వేటకు వెళ్ల వద్దని సూచించారు. ఇక తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలలో.. భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడ వద్దని ప్రజలకు సూచించారు. భారీ వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రకార్ జైన్ సూచించారు.



2లో..

## నేపాల్‌లో రాజకీయ సంక్షోభం

వరుసగా మంత్రుల రాజీనామాలు

ఇప్పటికే ముగ్గురు మంత్రుల రాజీనామా

దేశం విడిచేందుకు

ప్రధాని ఓలి సిద్ధమైనట్లు వార్తలు





## ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం

ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన ఎసిబి

గవర్నర్ అనుమతి కోరే అవకాశం

2లో..

## గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

హైదరాబాద్: గ్రూప్–1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునఃమూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ ప్రక్రియను 8 నెలల్లోపు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. గ్రూప్–1మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు.. ఇప్పటికే ఎంపిక పక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపి–కై–న అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు. పునఃమూల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. ఈ పిటీషన్లపై జూలై 7న వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షల ఫలితాలను టీ–జీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు– జూలై 7న ప్రకటించారు. తాజాగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీవాల్యుయేషన్ జరిపించాలని టీ–జీపీఎస్సీని ఆదేశిస్తూ తీర్పునిచ్చారు.

## నేపాల్‌లో రాజకీయ సంక్షోభం

ఖాట్మాండు:బంగ్లాదేశ్ తరవాత ఇప్పుడు నేపాల్ రాజకీయ సంక్షోభంలో చిక్కుకుంది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు– చేసుకుంది. నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తినట్లు తెలుస్తోంది. హిమాలయ దేశం నేపాల్‌లో సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిషేధం విధించడాన్ని నిరసిస్తూ ఆ దేశ యువత చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. వేలాది మంది జనరేషన్ జెడ్ ఆందోళనకారులు సోమవారం దేశ రాజధాని కాఠ్మాండులో చేపట్టిన ఉద్యమం రణరంగాన్ని తలపించింది. ఈ నిరసనల్లో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. యువత హింసాత్మక నిరసనల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల నిషేధంపై నేపాల్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్‌తోసహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను నిషేధిస్తూ ఈ నెల 4న తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది. అయినప్పటికీ నిరసనలు చల్లారట్లేదు. మరోవైపు రాజధాని సహా పలు ప్రధాన నగరాల్లో సైన్యం మోహరించింది. ఆ దేశ ప్రధాని కేపీ ఓలి రాజకీయ సంక్షోభంలో ఇరుక్కున్నారు. ఇప్పటికే పలువురు కేబినెట్ మంత్రులు రాజీనామా చేశారు. హోంమంత్రి రమేష్ లేఖక్ అధికారికంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కేబినెట్ సమావేశంలో లేఖక్ తన రాజీనామాను ప్రధాని ఓలికి సమర్పించారు. ఆ తర్వాత వ్యవసాయ శాఖ మంత్రి రామ్‌నాథ్ అధికారి, ఆరోగ్య శాఖ మంత్రి ప్రదీప్ పౌడేల్ కూడా తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో నేపాల్‌లో రాజకీయ సంక్షోభం నెలకొనే పరిస్థితి తలెత్తింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో నేపాల్ ప్రధాని కేపీ ఓలి దేశం విడిచి పారిపోయేందుకు సిద్ధమైనట్లు– వార్తలు వస్తున్నాయి. ఆయన దుబాయ్ కి వెళ్లేందుకు రెడీ అవుతున్నట్లు– సమాచారం. హిమాలయ ఎయిర్‌లైన్స్ అనే ప్రైవేట్ విమానయాన సంస్థకు చెందిన ÷–లఫైట్‌లో ఆయన దుబాయ్ వెళ్లేందుకు సిద్ధమైనట్లు– తెలిసింది. ఆయన ఇప్పటికే ఉప ప్రధాన మంత్రికి తాత్కాలిక బాధ్యతలు కూడా అప్పగించినట్లు– మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అయితే, ఓలి వైద్య చికిత్స నిమిత్తం దుబాయ్ వెళ్తున్నట్లు– ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 4వ తేదీన నేపాల్ ప్రభుత్వం సోషల్‌మీడయాపై నిషేధం విధించింది. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సోషల్ మీడియా మద్దతుదారులు ఆందోళనలకు పిలుపునిచ్చారు. వారి పిలుపుమేరకు యువత సోమవారం భారీ ఎత్తున నిరసనలు నిర్వహించారు. ఆ దేశాధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాని నివాసాలను చుట్టుముట్టారు. దీంతో పోలీసులు కాల్పులు జరపడంతో 19 మంది మృతి చెందారు. అయినప్పటికీ.. నేపాల్ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. రెండోరోజు మంగళవారం కూడా పెద్దఎత్తున యువత వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచే పార్లమెంటు– వెలుపల రోడ్లని ఆందోళనకారులు నిర్బంధించారు. కలంకి వంటి ప్రాంతాలతోపాటు– మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఆందోళనకారులు రోడ్లను నిర్బంధించారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రభుత్వం మంగళవారం నేపాల్‌లోని భారత పౌరులకు కీలక సూచన జారీ చేసింది. భారత విదేశాంగ శాఖ అధికారిక ప్రకటనలో నేపాల్‌లోని పరిస్థితిని గమనిస్తున్నామని తెలిపింది. ఈ క్రమంలో అక్కడ ఉన్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలు, నిబంధనలను పాటించాలని తెలిపింది. ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరు
సహనంతో వ్యవహరించి, సమస్యలను శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఆశిస్తున్నామని వెల్లడించింది. దీంతోపాటు మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు– వెల్లడించింది. అత్యవసర ప్రయాణాలు తప్పించి, నిరసనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరింది. శాంతియుత వాతావరణం తిరిగి నెలకొనేంతవరకూ జాగ్రత్తలు తీసుకోవాలని విదేశాంగశాఖ కోరింది. నేపాల్‌లో ఉన్న భారతీయ పౌరుల భద్రతే ప్రధానం అన్న నమ్మకంతో ఈ అడ్వైజరీని జారీ చేసింది. మొదట్లో ఈ ప్రదర్శనలు శాంతియుతంగానే జరిగాయి. కానీ, కొందరు ఆందోళనకారులు పోలీసు బ్యారికేడ్‌లను దాటి నిషేధిత పార్లమెంట్ ప్రాంతాల్లోకి వెళ్లారు. అక్కడ కొంతమంది నీటి బాటిళ్లు, చెట్ల కొమ్మలు పోలీసుల మీదకు విసిరారు.

## ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం

హైదరాబాద్: ఫార్ములా ఈ–కార్ రేస్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఏసీబీ స్పీడ్ పెంచింది.ఈ కేసుకు సంబంధించిన నివేదికను ఏసీబీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి ఇవ్వాలని నివేదిక పంపారు. ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్‌ను మూడు సార్లు ఏసీబీ ప్రశ్నించింది. అనుమతి రాగానే ఇద్దరిపై ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నట్టు– సమాచారం. ఫార్ములా–ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై 2024 డిసెంబరు 18న ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏ1గా కేటీ–ఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై నమోదైంది. 9 నెలల పాటు– ఈ కేసును విచారించిన ఏసీబీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ కేసులో కేటీ–ఆర్, ఐఏఎస్ అర్విండ్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కిరణ్ రావు, ఎఫ్ఈఓ లను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి కోసం ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చింది.. గవర్నర్ అనుమతి రాగానే ఫార్ములా ఈ కార్ రేసులో నిందితులపై చార్జ్ షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది.

# గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి

హైదరాబాద్,:టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పు నిజంగా హర్షించదగినది. గతంలో గ్రూప్–1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయని నిరుద్యోగులు సాక్షాధారాలతో సహా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, టీఎస్పీఎస్సీ మొండిగా వ్యవహరించింది. నిరుద్యోగుల ఆరోపణలను, వారు లేవనెత్తిన అంశాలను పట్టించుకోకుండా మూర్ఖంగా ముందుకు పోయిందని కేటీఆర్ విమర్శించారు. నిరుద్యోగులు లేవనెత్తిన ఏ అంశాన్ని పట్టించుకోకుండా వారిపై కేసులు పెట్టి, అణచివేతకి, లాఠీఛార్జీలకి గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఈరోజు హైకోర్టు తీర్పుతో నిరుద్యోగులకు న్యాయం జరిగిందని, ఇది ముమ్మాటికీ గ్రూప్–1 బాధితుల అలుపెరగని పోరాటానికి దక్కిన గెలుపు అని ఆయన పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్షా ఫలితాల్లోని అక్రమాల వంటి అనేక ఆరోపణలను, సాక్షాదారులను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతుందని



కేటీఆర్ అన్నారు. లోపభూయిష్టమైన పద్ధతులతో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటు–న్న రేవంత్ రెడ్డి, ఈ కోర్టు తీర్పునకు మీ సమాధానం ఏంటి? హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడిన మీ నిర్లక్ష్య వైఖరికి నేడు విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు. గ్రూప్–1 పరీక్షల్లోని అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. అత్యంత కీలకమైన గ్రూప్–1 ఉద్యోగాలను అంగట్లో సరుకు మాదిరిగా అమ్ముకోవాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల స్వార్థానికి హైకోర్టు తన తీర్పు ద్వారా అడ్డుకట్ట వేయడం చారిత్రక నిర్ణయమని ఆయన అన్నారు. 'ఎన్నికల ముందు, తర్వాత ఉత్త మాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు ద్వారా బుద్ధి కలగాలని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన హామీల సంగతి దేవుడెరుగు, కనీసం ఉద్యోగాలను భర్తీ చేయడం, అక్రమాలు లేకుండా పరీక్షలను ఎలా నిర్వహించా లో కూడా చేతగాని ఈ ప్రభుత్వ అసమర్థతను రాష్ట్ర యువత, విద్యార్థులు గుర్తిస్తున్నారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు 8 నెలలలోపు రీ–వాల్యుయేషన్ లేదా రీ–మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని కేటీ–ఆర్ డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్
చేశారు. అనవసర పట్టుదలకు పోకుండా హైకోర్టు లేవనెత్తిన అనేక లోపాలను దృష్టిలో ఉంచుకొని తీర్పును వెంటనే అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. ఈ అంశంలో విద్యార్థులు కోరుతున్న తీరుగా చర్యలు తీసుకోవాలని కేటీ–ఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మళ్లీ అప్పీళ్లు, కోర్టు కేసులు అంటూ యువతకు అన్యాయం చేయవద్దని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. విద్యార్థులు డిమాండ్ చేస్తున్న తీరుగా వెంటనే గ్రూప్ వన్ పరీక్షలను తిరిగి నిర్వహించి వేగంగా పూర్తి చేయాలని కేటీఆర్ కోరారు.

# ప్రజాసంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పాలన

అనంతపురం: ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మాజీ సీఎం జగన్ రెడ్డి ప్యాలెస్ నుంచి బయటకు వస్తే పూర్తి వాస్తవాలు తెలుస్తాయని.. అంతేగానీ తప్పుడు ప్రచారాలు చేస్తే మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం బుధవారం అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సభా ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు– చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. డ్రోన్ వ్యవస్థ ద్వారా తొలిసారిగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.




ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. 6 వేల మంది పోలీసులతో సూపర్ 6 సూపర్ హిట్ సభకు పటిష్ట భద్రత ఏర్పాటు– చేసినట్లు– తెలిపారు. 15 నెలల్లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల సరఫరాను పూర్తిగా నియంత్రించామన్నారు. సోషల్ మీడియా నియంత్రణకు త్వరలోనే చట్టం రాబోతోందని మంత్రి పేర్కొన్నారు. ఫేక్ ప్రచారాలు చేసే వారిని ఖచ్చితంగా నియంత్రిస్తామన్నారు. అనంతరం, పార్కింగ్ ప్రదేశాలతోపాటు– వీఐపీల భద్రతా ఏర్పాట్ల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అలాగే, సభ కారణంగా ఎక్కడా ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి అనిత కీలక ఆదేశాలు జారీ చేశారు. అరాచకం, విధ్వంసానికి జగన్.. అభివృద్ధి, సంక్షేమానికి చంద్రబాబు కేరాఫ్ అడ్రస్ అని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాయలసీమ ప్రాంతంలో వైకాపా పూర్తిగా పట్టుకోల్పోయిందని చెప్పారు. అనంతపురంలో బుధవారం 'సూపర్‌సిక్స్–సూపర్‌హిట్' విజయోత్సవ సభ నిర్వహించనున్న నేపథ్యంలో మీడియాతో ఆయన మాట్లాడారు. తెదేపాకు పట్టున్న రాయలసీమలో మరింత పట్టుబిగించేలా సభ జరుగుతోంది. గతంలో ఎన్టీఆర్.. ఇప్పుడు చంద్రబాబు, బాలకృష్ణ రాయలసీమ నుంచి ప్రాతినిధ్యం వహించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు
చేశామని పయ్యావుల తెలిపారు. రానున్న రోజుల్లో రాయలసీమలో వైకాపా జీరోకి పడిపోనుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీ–సీ ఎన్నికల దెబ్బ నుంచి వైకాపా ఇంకా కోలుకోలేదు. సూపర్ 6.. సూపర్ హిట్ సభకు అనంతపురం ఆతిథ్యం ఇవ్వడం సంతోషం. జగన్ అరాచకాలపై ప్రజలకు ఇంకా కోపం పోలేదని సురేంద్రబాబు అన్నారు.

# సంఘ్‌తో ఆరంభమైన రాజకీయ జీవితం

**బిజెపిలో అత్యంత సీనియర్‌గా..నమ్మకస్తుడిగా పేరు**

**రాధాకృష్ణన్ ను ఎంపిక చేసి..గెలిపించిన ఎన్‌డిఎ**

న్యూఢిల్లీ: బలమైన సంఘ్ నేపథ్యమున్న తమిళనాడు నేత సి.పి.రాధాకృష్ణన్ భారత 17వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. పార్టీకి అత్యంత విధేయుడిగా పేరుంది. ధన్‌ఖడ్ రాజీనామాతో ఏర్పడిన ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కోవడానికి భాజపా ఆయన్ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో నిలిపి గెలిపించింది. 1957 అక్టోబర్ 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో సి.కె.పొన్నుస్వామి–జానకి దంపతులకు రాధాకృష్ణన్ జన్మించారు. రాధాకృష్ణన్ 16 ఏళ్ల వయసులో తొలిసారి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, భారతీయ జన సంఘ్ సంస్థలతో కలిసి పనిచేశారు. ఆయన 1974లో సంఘ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ–సభ్యుడిగా కూడా వ్యవహరించారు. ఆ తర్వాత భాజపాను స్థాపించడంతో దానిలో చేరారు. 1998 లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు కోయంబత్తూర్ స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ టికెట్‌పై పోటీ– చేసి 1.5 లక్షల ఆధిక్యంతో విజయం సాధించారు. డీఎంకే నేత రామనాథన్‌ను నాడు ఓడించారు. ఆ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి గెలిచిన ముగ్గురు భాజపా ఎంపీల్లో రాధాకృష్ణన్ కూడా ఒకరు. రాజకీయ మార్పుల కారణంగా 1999లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆయన 55,000 ఓట్ల మెజార్టీతో గెలిచారు. రెండు సార్లు అటల్ బిహారీ వాజ్‌పేయీ సర్కారులో కేంద్ర మంత్రి అవకాశం త్రుటిలో చేజారింది. నాటి ప్రధానికి సన్నిహితుడిగా ఆయనకు పేరుంది. ఐరాస 58 సెషన్‌లో పాల్గొన్న పార్లమెంటరీ బృందంలో ఆయన సభ్యుడు. 2003 అక్టోబరులో ఐరాస జనరల్ అసెంబ్లీలో ప్రసంగించారు. మానవీయ, విపత్తు సహా సమన్వయంపై నాడు మాట్లాడారు. 2004 తర్వాత నుంచి ఆయన తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించలేదు. భాజపా తమిళనాడు శాఖకు ఆయన 2004, 2007లో రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. రాధాకృష్ణన్ సేవలను గుర్తించిన మోదీ సర్కారు 2023లో ఝార్ఖండ్ గవర్నర్‌గా నియమించింది. దాదాపు ఏడాదిన్నర అక్కడ పనిచేసిన తర్వాత గతేడాది మార్చిలో తమిళిసై సౌందర రాజన్ రాజీనామాతో తెలంగాణ, పుదుచ్చేరి బాధ్యతలను ఆయనకే అప్పగించారు. కానీ, జులైలో ఆయన్ను మహారాష్ట్రకు పూర్తి స్థాయి
గవర్నర్‌గా నియమించారు. మిగిలిన రాష్ట్రాల బాధ్యతలను ఇతరులకు అప్పగించారు. ఆయన కాలేజీ సమయంలో టేబుల్ –టెన్నిస్ ఛాంపియన్. బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌ను పూర్తి చేశారు.
జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడం అధికార ఎన్డీయేను ఇబ్బందికి గురి చేసింది.ఈ నేపథ్యంలో పార్టీకి అత్యంత నమ్మకస్తుడైన రాధాకృష్ణన్‌ను ఆ స్థానం భర్తీ చేసేందుకు ఎంపిక చేశారు.

# 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

హైదరాబాద్: ఈ నెల 17వ తేదీన నిర్వహించే తెలంగాణా ప్రజాపాలన దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు– చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లపై మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవీ గుప్తా, డీజీపీ డా. జితేందర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సి.ఎస్. రామకృష్ణారావు మాట్లాడుతూ, ఈనెల 17 తేదీన ఉదయం గన్‌పార్క్ లోని అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో జరిగే ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొంటారని వివరించారు. గన్÷–పార్క్ వద్ద జరిగే కార్యక్రమానికి జీ.హెచ్.ఎం.సి కమీషనర్ నోడల్ అధికారిగా ఉంటారని, గన్÷–పార్క్ కు ఫ్లోరల్ డెకరేషన్ తో పాటు–, షామియానా తదితర ఏర్పాట్లు– చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా నగరంలోని అని ప్రధాన కార్యాలయాలు, విగ్రహాలు, పర్యాటక ప్రదేశాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అన్నారు. పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించే సమావేశానికి తగు ఏర్పాట్లను చేపట్టాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా జరిగేలా చూడాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు.

నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు– తగు తాగునీరు, శానిటేషన్ ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు– చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వీవీఐపీలతో పాటు– ప్రజాప్రతిధులందరికీ ఆహ్వాన పత్రికలను అందచేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, మున్సిపల్ శాఖ కార్యదర్శి ఇలంబర్తి, ప్రోటోకాల్ శాఖ డైరెక్టర్ శివలింగయ్య, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, ఎస్.పి.డీసీ.ఎల్ ఎండి ముషారఫ్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి తదితర అధికారులు హాజరయ్యారు.

## వేగంగా శాసనమండలి పునరుద్దరణ పనులు

**పరిశీలించిన గుత్తా సుఖేందర్,స్పీకర్ గడ్డం ప్రసాద్ రావులు**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రాంగణములోని పాత అసెంబ్లీ పనులు చురుకుగా సాగుతున్నాయి. దీనిని మండలిగా మార్చేందుకు పునరుద్దరణ పనులు చేపట్టారు. తెలంగాణ శాసన పరిషత్ భవనం (హెరిటేజ్ బిల్డింగ్) పునర్నిర్మాణ పనులను తెలంగాణ శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, పరిషత్ డిప్యూటీ– చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు మంగళవారం పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే సమయంలో హెరిటేజ్ భవనం అయినందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న సమావేశాలు ఈ భవనంలో నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనులను పరిశీలించడానికి వస్తారని, పనులలో ఎలాంటి జాప్యం చేయకుండా , వేగంగా పూర్తిచేసి శాసన మండలి అధికారులకు అప్పగించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆర్అండ్ బి అధికారులు, అగాఖాన్ సంస్థ ప్రతినిధులతో అసెంబ్లీ స్పీకర్ చాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు**

హైదరాబాద్: ఈ నెల 17వ తేదీన నిర్వహించే తెలంగాణా ప్రజాపాలన దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు– చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లపై మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవీ గుప్తా, డీజీపీ డా. జితేందర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సి.ఎస్. రామకృష్ణారావు మాట్లాడుతూ, ఈనెల 17 తేదీన ఉదయం గన్‌పార్క్ లోని అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో జరిగే ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొంటారని వివరించారు. గన్÷–పార్క్ వద్ద జరిగే కార్యక్రమానికి జీ.హెచ్.ఎం.సి కమిషనర్ నోడల్ అధికారిగా ఉంటారని, గన్÷–పార్క్ కు ఫ్లోరల్ డెకరేషన్ తో పాటు–, షామియానా తదితర ఏర్పాట్లు– చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా నగరంలోని అని ప్రధాన కార్యాలయాలు, విగ్రహాలు, పర్యాటక ప్రదేశాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అన్నారు. పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించే సమావేశానికి తగు ఏర్పాట్లను చేపట్టాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా జరిగేలా చూడాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు– తగు తాగునీరు, శానిటేషన్ ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు– చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వీవీఐపీలతో పాటు– ప్రజాప్రతిధులందరికీ ఆహ్వాన పత్రికలను అందచేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, మున్సిపల్ శాఖ కార్యదర్శి ఇలంబర్తి, ప్రోటోకాల్ శాఖ డైరెక్టర్ శివలింగయ్య, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, ఎస్.పి.డీసీ.ఎల్ ఎండి ముషారఫ్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి తదితర అధికారులు హాజరయ్యారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి



న్యూఢిల్లీ: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ– అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు.ఈ భేటీ–లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు– మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ–వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు– ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు– అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు–, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# లోక్ అదాలత్ ద్వారనే సత్వర న్యాయం జరుగుతుంది జిల్లా ఎస్పీ:

**రావుల గిరిధర్ ఐపీఎస్.**

**ఉదయం న్యూస్ వనపర్తి**



రాజీ మార్గమే రాజ మార్గం సమయాన్ని డబ్బులను ఆదాచేసుకోవాలి.కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేము. కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు, రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు. ఈ నెల 13వ తేదీన జరుగు "జాతీయ మెగా లోక్ అదాలత్"ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి ఎస్పీవివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి...ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే అప్పుడే సమసిపోతాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్-13వ తేది వరకు వనపర్తి జిల్లా కోర్టులలో "జాతీయ మెగా లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు పోలీసులు అందుబాటులో ఉంటారని జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, న్యాయస్థానం ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

# బాల్యవివాహాలు నిర్మూల్లిద్దాం, సమాజాన్ని కాపాడుదాం :డివిజనల్ రెవిన్యూ ఆఫీసర్ నాగజ్యోతి

**ఆత్మకూరు ఉదయం న్యూస్**




ల09-09-2025 వ తేదీన మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు డివిజనల్ రెవెన్యూ ఆఫీసర్ డి నాగజ్యోతి గారి ఆధ్వర్యంలో గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పై ఎస్ డి ఎల్ ఎం ఎం ఏ మరియు డాక్టర్ కాంతారావు గారి సమక్షంలో ఎస్ డి ఎల్ ఏ సి సమావేశము నిర్వహించడం జరిగినది ఈ సమావేశం నందు డివిజనల్ రెవెన్యూ ఆఫీసర్ నాగజ్యోతి గారు మాట్లాడుతూ ఆత్మకూరు డివిజన్ పరిధిలో ఆడపిల్లల శాతం తక్కువగా ఉన్నందున బాల్య వివాహములు జరగకుండా చూడాలన్నారు దీనివల్ల కుటుంబం పట్ల సమాజం పట్ల ప్రభావం చూపుతోందని అదేవిధంగా ఈ చట్టం పట్ల చెంచు గూడెం ప్రజలకు చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా క్షేత్రస్థాయి సిబ్బందిని కలిసి కృషి చేసే విధంగా చూడాలన్నారు . ఈ సమావేశం నందు కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ ఎన్ కాంతారావు నాయక్ గారు మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పట్ల అవగాహన వైద్య సిబ్బంది ద్వారా విద్యాలయాలలో చదువుకునే విద్యార్థులకు ఆసుపత్రులకు వచ్చే వారికి వివిధ రకాల ప్రసారం మాధ్యమంలో ద్వారా తెలియజేయగలరు అని తెలిపారు. డాక్టర్ కవిత గారు మాట్లాడుతూ చట్టం పట్ల ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు వారి సహాయకులకు గోడపత్రుల ద్వారా ఆవాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సమావేశం నందు ప్యార్లల్ అడ్వకేట్ జి బతుకులయ్య వారు మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం లోని శిక్షలు మరియు జరిమానాల గురించి తెలియజేశారు. జుల్ఫికర్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ గారు అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తానని

తెలియజేశారు. నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి కార్యాలయం నుండి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కే మద్దిలేటి, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరి పెద్ద మస్తానయ్య గారు మరియు మెరీబా సంస్థ నుండి ఓ ఆర్ డబ్ల్యు ఎస్ పీర్ ఎడ్యుకేటర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సమరంపై మీనమేషాలు !



రెండు తెలుగు రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికలు జరగాల్సి ఉంది. తెలంగాణలో మాత్రం ఈ నెలాఖరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్ల పంచాయితీ తేలకపోవడంతో ప్రభుత్వం వెనకాముందూ ఊగిసలాడుతోంది. ఎపిలో మాత్రం ఇంకా ఎలాంటి అడుగు పడడం లేదు. ఇటీవల పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నిక మాత్రం పెద్ద ఎత్తున జరిపించారు. నిజానికి గ్రామాలను బలోపేతం చేయాలంటే సర్పంచ్‌లే కీలకం. కానీ గ్రామాలను బలోపేం చేసే విశగా ప్రభుత్వాల కార్యాచరణుండడం లేదు. గ్రామాలను తమ గుప్పిట్లో పెట్టుకుని రాజధాని నుంచి పాలిస్తున్నారు. గ్రామాలు ఆర్థికంగా బలోపేతం కాకుండా ప్రభుత్వాల మీద ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్నది. సిఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెల్లగా అడుగులు వేస్తున్నా.. అనేక జటిల సమస్యలకు పరిష్కారం చూపేదిశగా పాలన సాగాల్సి ఉంది. అనేక గ్రామీణ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇదే సమయంలో విపక్ష బిఆర్ఎస్ కేవలం విమర్శక పాత్రకే పరిమితం అయ్యింది. తమ పదేళ్ల పాలన వైఫల్యాలపై సమాధానం ఇవ్వడం లేదు. కాళేశ్వరం, ఇ కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్ కావచ్చు..అప్పులు కావచ్చు.. వ్యవస్థలను భ్రష్టు పట్టంచడం కావచ్చు.. ధరణి పేరుతో దోపిడీ కావచ్చు...భూములను చెరపట్టడం కావచ్చు..ఇలా చెప్పుకుంటూ పోతే అనేకానేక సమస్యలపై నిత్యం వస్తున్న విమర్శలను పట్టించుకోకుండా అతితెలివితో ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ మరో ఎన్నికల సమరానికి తెరలేవనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరుగనున్నాయి. సర్పంచ్, మండలాలు, జడ్పీల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్‌కు, విపక్ష బిజెపి, బిఆర్ఎస్‌లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తోన్న ప్రభుత్వం..ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయడం లేదు. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపడితే బాగుండేది. అలాగే బియ్యం ధరలు మండిపోతున్న వేళ..కిలో రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రూపాయికి కొత్తిమీర కూడా రాని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాలన్ని కొనసాగించడం సరికాదు. ఇకపోతే గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలకు వలసలు తగ్గుతాయి. పట్టణాలపై భారం పడదు. గ్రామాల్లో విద్య,వైద్యం, సాగు,తాగునీ టి సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించాలి. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు,సర్పంచ్‌లు కూడా బాధ్యతా రహితంగా వ్యవహరించడంవల్ల ఇంతకాలం గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగలేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టించారు. వివిధ పథకాలతో సర్పంచ్‌లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామా సర్పంచ్ వ్యవస్థను గత జగన్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది. సర్పంచ్‌లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్బీకెలతో పెత్తనం సాగించారు. ఎన్నికైన సర్పంచ్‌ల ను దమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించ కుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయించడంతో గ్రామాలు సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్దం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. ప్రతి పనికీ సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్ధకు సంబంధించి నదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. చెత్తను వీదుల్లో పడేయడం, కాలువల్లో పడేయడం ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యంపై బాధ్యత లేకుండా పోయింది. చెత్త ఎత్తేయడం అధికారుల పని అన్న భావనలో ప్రజలు ఉన్నారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, పర్యావరణపై గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగాలి. చైతన్యం చేయాలి. గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పరిశుభ్రత లోపించిన కారణంగానే

వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. చాలా పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను, పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా




**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**

ఆదోని లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మాజీ పార్లమెంటు సభ్యురాలు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి గారు, ఎమ్మెల్సీ మధుసుదన్ గారు ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై ఆదోనిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం దగ్గరకు రైతులు, పార్టీ నాయకులతో, కార్యకర్తలతో కలిసి భారీ సంఖ్యలో ర్యాలీగా వెళ్లి సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. శ్రీమతి బుట్టా రేణుక మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు దీనమైన పరిస్థితిలో ఉన్నారని, రైతులకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని,యూరియా, ఎరువులు దొరకక రైతులు లైన్ లో నిలబడితే మంత్రిగారు ఎగతాళిగా బఫే కొరకు నిలబడ్డారని మాట్లాడుతారని, రైతులకు సరైన సమయంలో ఎరువులు దొరకక పంట పండించకపోతే మనకు తినడానికి తిండి కూడా దొరకదని, పండించిన పంటకు ఉల్లి,పొగాకు,మిరప పత్తి పంటలకు సరైన ధరలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని కుటుంబ ప్రభుత్వపై మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# తుగ్గలి ప్రాథమిక వైద్యశాలను తనిఖీ చేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ దేవి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ గంజిమల దేవి మంగళవారం రోజున తుగ్గలి ప్రాథమిక వైద్యశాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ఫుడ్ కమిషన్ మెంబర్ వైద్యాధికారులతో మాట్లాడి పలు విషయాలను తెలుసు కున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అధికంగా ప్రసవాలు చేయాలని,దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె వైద్యులకు తెలియజేశారు. అదేవిధంగా బాలింతలకు మరియు గర్భవతులకు అంగన్వాడీల ద్వారాన్ని సక్రమంగా పౌష్టికాహారాన్ని అందజేయాలని ఆమె తెలియజేశారు.వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని తెలియజేశారు.గర్భవతులకు ఎటువంటి లోపాలు లేకుండా పౌష్టికాహారాన్ని అందజేయాలని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అమర్నాథ్,రోజా రమణి,ప్రవీణ,మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు,సూపర్వైజర్లు నాగమ్మ, వెంకటరమణయ్య,ఫార్మసిస్ట్ రమేష్,ల్యాబ్ టెక్నీషియన్ మౌలాలి, సిబ్బంది రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బోధి పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిచర్ కార్యక్రమం

**పిడుగురాళ్ల ఉదయం న్యూస్ సెప్టెంబర్ 09 :**






పిడుగురాళ్ల మండలం తుమ్మల చెరువు గ్రామంలోని బోధి పాఠశాలలో ఇన్వెస్టిచర్ కార్యక్రమాన్ని మంగళవారం ఎంతో ఉత్సాహంగా, శ్రద్ధగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాస్కర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ ద్వారా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. శాలువాలు, బ్యాడ్జ్‌లు అందజేసి గౌరవాభివందనాలు చేశారు.ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం కూడా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ప్రేరణనిచ్చేలా ముందుండి నిర్వహించారు. పాఠశాల క్యాబినెట్ సభ్యులకు శాలువాలు, బ్యాడ్జ్‌లు అందజేసి వారికి నాయకత్వ బాధ్యతలు అప్పగించారు. విద్యార్థులు వారిని అభినందించి, భవిష్యత్తులో ఉత్తమ నాయకులుగా ఎదగాలని శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్య అతిథి భాస్కర్ రెడ్డి విద్యార్థులను ఉత్సాహపరిచేలా మాట్లాడుతూ, క్రమశిక్షణతో ముందడుగు వేయాలని, టీమ్‌వర్క్‌ను అలవాటు చేసుకోవాలని, సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు మంచి అనుభవాన్ని అందించిందని, భవిష్యత్ నాయకత్వానికి ఇది ఉపయోగకరంగా మారిందని తెలియజేశారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించి, సమాజానికి ఉపయోగపడే యువ నాయకులను తయారు చేయడంలో దోహదపడతాయి అని అన్నారు.

# గ్రామాల ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలి

**హైదరాబాద్:** త్వరలోనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలనుకుంటున్న ప్రభుత్వం గ్రామాలను బలోపేతం చేసేలా సర్పంచ్ వ్యవస్థను పటిష్టం చేయాల్సి ఉంది. గ్రామాలపై అదేపనిగా పెత్తనం చేయకుండా సాగాలి. కులవృత్తులను,గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొదిస్తే తప్ప గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయలేం అని పలువురు ప్రముఖులు చెబుతున్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సి ఉంది. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. పల్లెలో చేపడుతున్న ఏ కార్యక్రమం అయినా, అంతా అధికారుల పర్యవేక్షణలోనే సాగుతోంది. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుకోవాలన్న సర్కార్ నిర్ణయంతో గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలకాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించాలని ఎప్పటినుంచో కోరుతున్నారు. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. ఇకపోతే గ్రామాల్లో సర్పంచ్‌ల బాధ్యత నామమాత్రంగా ఉంటోంది. వారికి బాధ్యత అప్పగిస్తే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్ధంగా శిక్షించేలా చట్టం రూపొందించిన ప్రభుత్వం నిధుల కోసం కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామాల్లో పన్నులు ఇతరత్రా రూపంలో వస్తున్న ఆదాయం సరిపోవడం లేదు. గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగితే తప్ప నిధులు సమకూరవు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు.

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలు రద్దు చేయాలి

## నవయుగ కంపెనీ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన ఆదివాసులు

## మా అడవి జోలికి వస్తే ఖబడ్దార్ - ఆదివాసులు

(అరకులోయ ఉదయం న్యూస్)



హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కార్పోరేట్ కంపెనీ లైన అదానీ, నవయుగ, మెగా కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పీ. అప్పల నరస డిమాండ్ చేశారు. ఆదివాసి హక్కులు చట్టాలు ఉల్లంఘించి అడవి,భూమి, గ్రామాలు జల సమాధి చేయొద్దని అల్లూరి సీతారామరాజు జిల్లా లోతేరు పంచాయతీలో తోరడంవలస నుండి లోతేరు పంచాయితీ కేంద్రం వరకు ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించి నవయుగ బడా కంపెనీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.

అనంతరం తేరులో జరిగిన సభలో పోరాట కమిటీ కోకన్వీనర్ కిల్లో నోబో అధ్యక్షతన జరిగిన సభలో ఆదివాసి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పలనర్స రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం గుజ్జెలి హైడ్రోపారో ప్రాజెక్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా కార్పొరేట్ కంపెనీ లతో ఒప్పందం చేసుకోవడం రాజ్యాంగ వ్యతిరేకం అన్నారు. ఆదివాసీ ప్రజలు వ్యతిరేకస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మొండిగా గుజ్జెలి హైడ్రో పవర్ ప్రాజెక్టుకు 1400 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం నుండి 2400 మెగావాట్లు కు కూటమి ప్రభుత్వం పెంచడం అన్యాయం. ఆదివాసీ ప్రజల మనోభావాలకు కూడ గౌరవం ఇవ్వడం లేదని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముక్కుమ్మడీగా అటవీ, పర్యావరణ అనుమతి ఇచ్చిందని ఇవ్వడం అటవీ హక్కుల చట్టానికి విరుద్ధం అన్నారు. మోడీ కేంద్ర ప్రభుత్వం అదానికి కుమ్ముకాస్తుందని కేంద్ర విద్యుత్ ఆదారిటి నుండి అనుమతులు ఇస్తూ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ యొక్క సామర్థ్యం పెంచడం, మెగా వాట్స్ పెంచడం దారుణం మన్నారు. గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి పెద్ద తేడాలేదని అన్నారు. గుజ్జెలి పేరుతో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మించే ఎగువ డ్యామ్ వలన అరకులోయ మండలం లోతేరు ఇరగాయ పంచాయితీ పరిధిలోలోతేరు,కాగువలస ,తొరడంవలస ,దుదికొండ ,ముసిరిగుడ,అంటిపర్తి,దడదడవలస, అడారి ,ధనసానివలస, తాంగులబెడ్డ, ఒల్డిపనస,దవడగూడ, మొర్రిగూడ, చెంద్రుపొద, మన్యం పార్వతిపురం జిల్లా పాచిపేట మండలం పరిధి చిట్ పరం,శతభి,తంగలం, గ్రామాలు పూర్తిగా జల సమాధి అవుతాయని సుమారు 1000 కుటుంబాలు 5000 మంది ఆదివాసులు నిరాశ్రయుళవుతారని 10 వేల ఎకరాల జిరాయితీ అటవీ భూములు జలసమాధి అవుతుందని తక్షణమే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు జీవో నెంబర్ 51 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతగిరి, అరకులోయ హుక్కుంపేట,మండలాల పరిధిలో 16 పంచాయితీలు 150 గ్రామాలు 50 వేలమంది ఆదివాసులు జలసమాధి కాబోతున్నారని మూడు మండలాల పరిధిలో పెదకోట,చిట్టంవలస, గుజ్జెలి పేర్లతో 4700 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం అనుమతి ఇస్తూ జీఓ నెంబర్ 51 జారీచేశారని ఆదివాసులు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ జిల్లా ప్రభుత్వ అధికారులు పోలీసు బలగంతో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మించే ప్రాంతాల్లో తిరిగి ఆదివాసులకు భయాందోళన సృష్టిస్తున్నారని అయిన ఆదివాసులు తమ సాంప్రదాయ ఆయుధాలతో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మించే కంపెనీ నవయుగ అదాని బడా కంపెనీల ఏజెంట్లను ప్రభుత్వ అధికారులను ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారని తమ జీవితాలు చిద్రంచేసి అడవి, భూమి, పచ్చని పంట పొలాలు బడా కంపెనీల లాభాల కోసం ఆదివాసులను బలి చేయొద్దని ప్రభుత్వం మొండిగా ఆదివాసులు జోలికొస్తే తమ సాంప్రదాయ ఆయుధాలతో ఎదుర్కొంటామని తక్షణమే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు జీవో నెంబర్ 51 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా మండల నాయకులు టి కృష్ణారావు బుజ్జిబాబు,రామారావు,కిల్లో బుజ్జిబాబు పోరాట కమిటీ కన్వీనర్ కొర్రా స్వామి సూపర్ సర్పంచ్ గుబ్బాయి శ్రీరాములు, పెసా కమిటీ సభ్యులు కిల్లో రామన్న, భీమ, మోహన్, నర్సింగ్, మాజీ ఎంపీటీసీ మోహన్ మాజీ సర్పంచ్ రఘునాథ్,వార్డుసభ్యులు కె జగనాధం, వెంకటరావు మంగయ్య, సుబ్బారావు, అప్పలస్వామి, బాబూరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఏసీబీ వలలో నార్సింగి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక.?

అధికారుల ముందు కంటతడి పెట్టిన మణిహరిక

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



హైదరాబాద్ లోని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల రాధ రియల్టర్ వెంచర్లో ఒక ప్లాట్కు ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఎల్ ఆర్ ఎస్, క్లియరెన్స్ ఇచ్చేందుకు 10 లక్షలు లంచం డిమాండ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక?4 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు.వినోద్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు ఈ ఆపరేషన్ నిర్వహించారు.

వినోద్ నుండి లంచం తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు మణిహారికను పట్టుకున్నారు.

# పాఠశాలలకు బీరువా మరియు ర్యాక్స్ ను అందజేస్తున్న పి ఆర్ టీ యు సభ్యులు

ఉదయం న్యూస్ చాగలమర్రి



చాగలమర్రి మండలంలోని ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా కంకణం కట్టుకున్న చాగలమర్రి పి ఆర్ టి యు రెండవ విడతలో భాగంగా మద్దూరు ఉన్నత పాఠశాలకు 12000 రూపాయలు విలువ చేసే బీరువా, చిన్న వంగలి ఉన్నత పాఠశాలకు 10,000 రూపాయలు చేసే బీరువా, చాగలమర్రి బాలురు ఉన్నత పాఠశాలకు 11750 విలువ చేసే ఐదు అల్మారా రాక్స్ చాగలమర్రి బాలికోనత పాఠశాలకు 9400 విలువ చేసి 4 ర్యాక్స్ గొడుగునూరు ఉన్నత పాఠశాలకు 4500 విలువచేసే రెండు మొత్తం సుమారు 50 వేల రూపాయలు పిఆర్టియు చాగలమరి మండల శాఖ తరపున అందజేసినట్లు పి ఆర్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ బి రవీంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డి మౌలాలి జిల్లా నాయకులు నారాయణమూర్తి,రవి ప్రకాష్ రెడ్డి, రవి శంకర్ రెడ్డి, షరీఫ్,మండల నాయకులు దస్తగిరి, శివరామకృష్ణ, సురేష్ బాబు,శ్రీనివాసులు, మోహన్ రాజు,బాబు, రాజ్ కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సుబ్బయ్య, రత్నకుమారి, దిల్షాద్ బేగం,సుధా కుమారి,తహరే బేగం ఈ సందర్భంగా మద్దూరు బాలుర బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మహబూబ్ బాషా సుధాకర్ గుప్తా, జీవయ్య,శివలక్ష్మి చాగలమర్రి పి ఆర్ టీ యు మండల శాఖను అభినందించారు.

# ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతిపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడిని

త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన సెప్టెంబర్ 6, 2025న జరిగింది.!

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్




కేసు వివరాలు:జ్వరంతో బాధపడుతున్న యువతిని ఆమె తల్లిదండ్రులు సెప్టెంబర్ 6వ తేదీన కరీంనగర్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అదే ఆసుపత్రిలో కాంపౌండర్, ఓటీ టెక్నీషియన్గా పనిచేస్తున్న మహారాష్ట్రకు చెందిన పెద్ది దక్షన్ మూర్తి ఏ, దక్షిణామూర్తి అనే వ్యక్తి రాత్రి విధుల్లో ఉండగా బాధితురాలికి మత్తు మందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని బాధితురాలు తన తండ్రికి చెప్పడంతో, అతను వెంటనే కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు క్రైమ్ నెంబర్ 343/2025, సెక్షన్ 64(2)(ఇ) బిఎన్ఎస్, 2023 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.నిందితుడి అరెస్ట్:పోలీసులు వెంటనే ఆసుపత్రికి వెళ్లి సాక్షులను విచారించారు. టెక్నికల్ ఆధారాలను సేకరించారు. ఆధారాలన్నీ పరిశీలించిన తరువాత, సెప్టెంబర్ 8న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.నిందితుడి నేపథ్యం?నిందితుడు పెద్ది ఏ,దక్షన్ మూర్తి అతను మహారాష్ట్రలోని గడ్చిరొలి జిల్లా, సిరోంచ తాలూకా, లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందినవాడు. అతను ఇంటర్మీడియట్ బైపిసి, వరకు చదువుకుని, నాలుగు సంవత్సరాల క్రితం కరీంనగర్ వచ్చాడు. మొదట ఆర్కిడ్ ఆసుపత్రిలో వార్డ్ బాయ్గా పని చేసి, ఆ తర్వాత హరిణి ఆసుపత్రిలో మేల్ స్టాఫ్ నర్సుగా చేరాడు. అయితే, తరచుగా మద్యం సేవించి డ్యూటీకి రావడం వల్ల అతడిని ఉద్యోగం నుంచి తొలగించారు. అనంతరం స్వగ్రామానికి వెళ్లి తిరిగి కరీంనగర్ వచ్చి ఈ ఆసుపత్రిలో కాంపౌండర్గా చేరాడు. నిందితుడు తరచుగా అశ్లీల వెబ్సైట్లు చూస్తూ, మద్యం సేవించి విధులకు హాజరయ్యేవాడు అని పోలీసులు తెలిపారు.

హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు,

దర్యాప్తులో భాగంగా, ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం వహించినట్లు తేలితే సంబంధిత అధికారులకు నివేదిక పంపి తగు చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.యువతకు సూచన:ఈ సందర్భంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వాటికి బానిసలు కావద్దని పోలీసులు సూచించారు. ఈ కేసులో నిందితుడు చెడు అలవాట్లకు బానిసై తన జీవితాన్ని నాశనం చేసుకోవడమే కాకుండా, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డాడు అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

# పేరూరు గ్రామంలో స్మశాన వాటిక స్థల సమస్యను పరిష్కరించాలి.... టిడిపి నాయకుడు రామనాథరెడ్డి.

ఉదయం న్యూస్ రుద్రవరం.



మండలంలోని పేరూరు గ్రామంలో నెలకొన్న స్మశాన వాటిక స్థల సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని టిడిపి నాయకులు రామనాథరెడ్డి కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అన్ని మతాలకు సంబంధించి స్మశాన వాటికలు ఏటిగట్టు, వంకలు వాగులు ఉన్నచోట ఏర్పాటు చేయడం వల్ల వర్షాకాలంలో ఎవరైనా చనిపోయిన సమయంలో నీరు ప్రవహిస్తూ ఉండడంతో దహన సంస్కారాలు నిర్వహించుకోవడానికి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేరూరు గ్రామంలో హిందూ స్మశాన వాటిక ఉన్న ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టారన్నారు. సంబంధిత కాంట్రాక్టర్లు అక్కడ బ్రిడ్జి నిర్మాణానికి మట్టిని ఉపయోగించుకోవడంతో స్మశాన వాటికకు ఏర్పాటుచేసిన స్థలము లో గుంతలు ఏర్పడ్డాయి అన్నారు. దీంతో దహన సంస్కారాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ సమస్య గురించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లతో చెప్పినప్పటికీ వారు ఇంతవరకు ఎటువంటి పనులు చేపట్టలేదు అన్నారు. స్మశాన వాటిక సమస్యపై

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకువెళ్లామని ఆమె కూడా సానుకూలంగా స్పందించారని త్వరలోనే సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లు వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

# ఒక్కో ఉద్యోగి ఒక్కో మొక్క కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా 15వేల మొక్కలను నాటడం జరిగిందని

జిల్లా కలెక్టర్ కే. హైమావతి తెలిపారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఏక్ పేడ్ మా కే నామ్ స్ఫూర్తితో జిల్లా కలెక్టర్ ఆలోచన మేరకు సిద్దిపేట జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి వారి తల్లి పేరు మీద ఒక మొక్కను నాటే వినూత్న కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమా అగ్రవాల్ పర్యవేక్షణలో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా రూపకల్పన చేసి మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఒక్కో ఉద్యోగి ఒక్కో మొక్కను నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ మరియు వివిధ శాఖల ఉద్యోగులు అందరు కలిసి జిల్లా అధికారుల నివాస గృహాల సముదాయం సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థలం వరకు ర్యాలీగా వచ్చి జిల్లా కలెక్టర్ తో సహా జిల్లా స్థాయి అధికారులు, ఇతర ఉద్యోగులు అందరూ ఒక్కో ఉద్యోగి ఒక్కొక్క మొక్క దగ్గరికి వెళ్లి మొక్కను నాటి సెల్ఫీ దిగి సోషల్ మీడియాలలో షేర్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అదనపు కలెక్టర్ సిద్దిపేట ఆక్సిజన్ పార్కులో ఒక్కో ఉద్యోగి ఒక్కో మొక్క కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ. జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమం ద్వారా 22 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకొని వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా 100% మొక్కలను నాటడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా సంతృప్తి చెందేలా వారి తల్లి పేరు మీద ఒక్కొక్క ఉద్యోగి ఒక మొక్కను నాటాలనే ఆలోచన మేరకు జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్ పర్యవేక్షణలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ మనస్ఫూర్తిగా ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా పోలీస్ శాఖ తో సహా 15 వేల మొక్కలను ఒకే రోజు నాటడం జరిగిందని తెలిపారు. తల్లికి ఏమిచ్చినా తల్లి రుణం తీర్చుకోలేమని అందుకే తల్లి పేరు మీద మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యతను ఆ ఉద్యోగి చూసుకోనున్నారని తెలిపారు. తల్లి తర్వాత భూమిని మాతతో పోలుస్తాము కాబట్టి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై భూమాత రుణాన్ని కూడా తీర్చుకునే అవకాశం ఇలా లభిస్తుందని తెలిపారు.

అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమా అగ్రవాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భూమాతకు సహకరించడంలో చిన్న ప్రయత్నం ఒక్క ఉద్యోగి ఒక్కో మొక్క నాటడం కార్యక్రమని ఈ కార్యక్రమంలో జిల్లాలోని జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు ప్రభుత్వ ఉద్యోగులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. దీన్ని స్ఫూర్తితో ప్రజలందరూ కూడా మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు.

# పొలం పిలుస్తోంది

ఉదయం న్యూస్ చాగలమర్రి



ఈ.. రోజు చాగలమర్రి మండలంలోని సెట్టివీడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ గారు మాట్లాడుతూ సమగ్ర ఎరువుల వాడకం వలన నేల ఆరోగ్యం కాపాడుకోవడమే కాకుండా భూమిలో పోషకాలు స్థిరీకరించబడకుండా మొక్కకు అందేలా చేయవచ్చు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు అధికంగా నత్రజని మరియు భాస్వరం ఎరువులు వాడడం వలన మొక్కకు సరైన పోషకాలు అందక భూమిలో స్థిరీకరించబడి లవణ శాతం పెరిగి భూమి సారవంతం తగ్గిపోతుంది. ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా నానో యూరియా మరియు నానో డి. ఏ.పి వాడకం వలన మొక్కకు సరైన పోషకాలు అధిక మోతాదులో అందుతాయి ఫలితంగా చీడ పీడలు తక్కువగా ఆశించటమే కాకుండా తక్కువ పెట్టుబడితో రైతుకు లాభం చేకూర్చే విధంగా ఆశించిన దిగుబడి వస్తుంది. కావున నేటి ఆధునిక కాలంలో పరిస్థితులకు అనుగుణంగా నూతన సాగు పద్ధతులు పాటించడం అనివార్యం మరియు లాభదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక పర్మిట్లు ఇవ్వాలి !



.నాగనమోని చెన్నరాములు

BCFరాష్ట్ర అధ్యక్షులు

సెప్టెంబర్ 9 , వనపర్తి: వనపర్తి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకకు జిల్లా కలెక్టర్ పర్మిట్లు ఇచ్చి ఇసుక అందేటట్లుగా చర్యలు తీసుకోవాలి. ఇండ్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినవారు ఇళ్లు నిర్మాణానికి అవసరమైన ఇసుకకు ఇల్లు నిర్మించుకునే వాళ్లు అవస్థలపాలు అవుతున్నారు. ఇంటి నిర్మాణ సమయానికి ఇసుక అందకపోవడం వల్ల ఇంటి యజమానులు నిర్మాణ కార్మికులు వచ్చి రోజుల తరబడి ఎదురుచూసి పని ఆగి పోవడంతో ఖర్చులు పెరిగి ,తిరిగి కార్మికులు రాకపోవడంతో పని ఆగిపోయి , నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోవడం పెట్టిన డబ్బులు నిలిచిపోయి ఇండ్లు నిర్మాణం పూర్తి కాక , బిల్లులు మంజూరు కాకపోవడం వల్ల పేద ప్రజలు దిక్కుతోచని పరిస్థితిలో బిక్క మొఖం వేసుకుని దీనంగా ఎదురు చూస్తున్నారు. కాబట్టి సరియైన సమయానికి “ ఇసుక “ అందేటట్లుగా సంబంధిత గృహ నిర్మాణ శాఖ అధికారులు బాధ్యతలు నిర్వహించే విధంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేయాలి . అలా కాణిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు BCF జిల్లా కమిటీ ఆధ్వర్యంలో “ ధర్నా “ నిర్వహిస్తాం BCF రాష్ట్ర అధ్యక్షులు హెచ్చరించారు .




# శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం

ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం

శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్న ప్రసాద పథకానికి కె. గాయత్రి, హైదరాబాద్ వారు దేవస్థానం అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,116 /- లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాద్కు అందజేయడం జరిగింది. అనంతరం దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు.

# ముక్కంటి సేవలో డీ షో డాన్స్ మాస్టర్ రమేష్, పండు

ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి సెప్టెంబర్ 9



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహు కేతు దోష నివారణ పూజలను డీ షో లో డాన్స్ మాస్టర్ రమేష్,జబర్దస్త్ షోలో నటిస్తున్న పండు,కుటుంబ సభ్యులతో కలసి ఆలయం కు విచ్చేశారు. మంగళవారం రాహు కాల సమయం లో రాహు కేతు కాల సర్ప దోష నివారణ పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్నారు. ఆలయం వెలుపల పండు, రమేష్ ను చూసిన అభిమానులు ఆప్యాయంగా పలకరించారు. అనంతరం చరవాణి తో సెల్ఫీలు ఫోటోలు దిగారు. అనంతరం వెంకటగిరి జాతరకు బయలుదేరి వెళ్లారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఆర్థిక, విద్యా రంగ సమస్యలపై "రణభేరిని" జయప్రదం చేయండి.

-యుటిఎఫ్ కడప జిల్లా శాఖ పిలుపు.

బద్వేలు ఉదయం ప్రతినిధి'



సంవత్సరాల తరబడి అపరిష్కృతంగా వున్న ఆర్థిక, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరుతూ సెప్టెంబర్ 15 నుండి 19 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న యుటియఫ్ రణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు పిలుపు నిచ్చారు. యుటిఎఫ్ భవన్ నందు రణభేరి కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి సర్వీసు రూల్సు సమస్యకు పరిష్కారం చూపడం లేదని, బదిలీలు, ప్రమోషన్లు పూర్తయి మూడు నెలలు కావస్తున్నా ఉపాధ్యాయులు ఇంకా పాత స్థానాల్లో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. మూడు నెలలుగా మినిమం టైం స్కేలు టీచర్లకు జీతాలు లేకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినా ప్రపంచబ్యాంక్, సాల్ట్ పథకం రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా 3వ వంతు ప్రైమరీ స్కూళ్లు ఇప్పటికే సింగిల్ టీచర్ స్కూళ్లుగా మారిపోయాయని, సగంపైన హైస్కూళ్లు సింగిల్ సబ్జెక్టు టీచరు స్కూళు ్గా తయారయ్యాని తెలిపారు. హైస్కూళ్లలో పని చేయాల్సిన స్కూలు అసిస్టెంట్లు సర్ ప్లస్ పేరుతో క్లస్టరు టీచర్లుగా, ప్రైమరీ స్కూలు హెడ్మాస్టర్లుగా పనిచేయాల్సిన పరిస్థితులు కల్పించారని తెలిపారు.

నాణ్యమైన విద్యనందిస్తామని చెబుతూనే ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రైవేటుకు తరలిపోయేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారని విమర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే 'యోగాంధ్ర', 'మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్' అంటూ బోధనకు ఆటంకం కలిగించే పని కావాలని చేస్తున్నారని ఆరోపించారు. ఎన్రోల్మెంట్ డ్రైవ్'కు పిలుపు ఇచ్చి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేయడం, అదే సమయంలో ట్రైనింగ్ పేరుతో ఉపాధ్యాయులను బడికి దూరం చేసశారని, తద్వారా తల్లిదండ్రులకు, సమాజానికి ప్రభుత్వ బడి పట్ల నమ్మకం లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. నిరంతరం బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులను ఊపిరి అడకుండా చేస్తున్నారని విమర్శించారు. ఆన్లైన్, అప్లోడింగ్ కార్యక్రమంగా 'విద్యాశక్తి' కార్యక్రమాన్ని మార్చివేసి, స్వచ్ఛందం అంటూనే ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. పరీక్షల మూల్యాంకనాన్ని ఉపాధ్యాయులకే పరీక్షగా మార్చేసారన్నారు. మరోవైపు ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయంగా ఇవ్వాల్సిన 12వ పిఆర్సీ ఊసే లేదని, ఈ కాలంలో కనీసం ఒక్క డిఏ కూడా ఇవ్వకపోగా, వేలాది కోట్లుగా పేరుకుపోయి బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సిపిఎస్ రద్దు విషయం మాట్లాడక పోగా , కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 సైతం అమలు చేయడం లేదని తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక సమస్యలతో బాటు విద్యారంగ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ఉపాధ్యాయులు స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధనపై కేంద్రీకరించే పరిస్థితులను కల్పించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు యుటియఫ్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఉపాధ్యాయులందరూ ఈ కార్యక్రమానికి మద్దతునిచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు కార్యదర్శులు సి.వి.రమణ, చెరుకూరి శ్రీనివాసులు, ఎస్.ఏజాస్ అహ్మద్, శివప్రసాద్, సుదర్శన్, జి.గోపీనాథ్,కె.సుధాకర్, ఈశ్వరరావు, సుబ్బయ్య, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా మాఫియా ను అరికట్టండి..అధిక ధరలకు విక్రయిస్తున్న దుకాణాల పై విజిలెన్స్ దాడులు నిర్వహించాలి.. సీపీఐ..

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



ఆత్మకూరు నియోజకవర్గంతో పాటు పాములపాడు,కొత్తపల్లి మండలాల్లో యూరియా మాఫియా జరుగుతుందని రైతులకు అందాల్సిన యూరియాను పక్కదారి పట్టిస్తూ 270 రూపాయలు అమ్మాల్సిన బస్తా 600 రూపాయలు రైతులకు విక్రయిస్తూ ధనార్జనే ధ్యేయంగా ప్రవేటు దుకాణ దారులు మోసం చేస్తున్నారని తక్షణమే ప్రత్యేక విజిలెన్స్ అధికారులచే దర్యాప్తు నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రమేష్ బాబు ఆత్మకూరు తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్ లు డిమాండ్ చేశారు.. యూరియా మాఫియ అరికట్టాలని కోరుతూ మంగళవారం ఇంచార్జి ఏ డి ఏ హేమలత కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కొరత పై రైతుల పక్షనా ఆందోళన కొనసాగిస్తున్నప్పటికీ అధికార ప్రభుత్వం మాత్రం యూరియా కొరతలేదని చెబుతుందని అయితే అధికార పార్టీ నాయకులకు యూరియా కొరత ఏ మాత్రం లేదని పేద రైతులకు యూరియా కొరత ఉందని అందుబాటులోకి రాక పోవడం తో 270రూపాయలు బస్తా 600 రూపాయలతో రైతులు కొనుగోలు చేస్తున్నారని ఇది న్యాయమా అని వారు ప్రశ్నించారు.. రైతులకు సకాలంలో యూరియా అందకుండా ఉంటే లారీలు లారీలు ఎక్కడ తరలిపోతున్నాయని యూరియా మాఫీయా అడ్డాగా మారిందని వారన్నారు. పాములపాడు మండలంలో ఒక బస్తా 600 రూపాయలు విక్రయించినట్లు పత్రికా ప్రకటన ద్వారా వచ్చిందన్నారు..

రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చిందని ఆ మాట ఎక్కడ పోయిందని వారు ప్రశ్నించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో యూరియా మాఫియా సీడ్స్ ఫర్టిలైజర్స్ యాజమాన్యాలు ధనార్జన ధ్యేయంగా అధికరేట్లకు విక్రయిస్తూ రెండు లేడ్జర్ బుక్కులతో వ్యాపారం కొనసాగిస్తున్నారని వారిపై ప్రత్యేక విజిలెన్స్ అధికారి చే దర్యాప్తు జరిపించాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారి హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు మహమ్మద్ హుస్సేన్,లల్లూ, పాములపాడు మండల నాయకులు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# నెత్తి మీద నీళ్లు చల్లుకుంటే చేసిన పాపాలు పోవు?

## ప్రజల కోరిక మేరకే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




హైదరాబాద్ కు దాహార్తి తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలే సీఎం రేవంత్ రెడ్డి.నిజాం సర్కార్ దూర దృష్టితో జంట జలాశయాలను నిర్మించడం వల్లే నగరానికి వచ్చిన వాళ్లకు తాగునీరు అందుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ సమీపంలోని గండిపేట వద్ద గోదావరి ఫేజ్ 2, 3కి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా హైదరాబాద్ జల మండలి ఆధ్వర్యంలో నిర్మించిన 16 జలాశయాలను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. ఆనాటి మున్సిపల్ మంత్రి శామీర్‌పేట వద్ద గోదావరి నీళ్లు నెత్తి మీద చల్లుకున్నారని గుర్తు చేశారు. నెత్తి మీద నీళ్లు చల్లుకుంటే మీరు చేసిన పాపాలు ఎక్కడికి పోవంటూ బీఆర్ఎస్ నేతలకు ఆయన చురకలంటించారు. మూసీ నదిలో ప్రవహించే నీరు విషంగా మారి పశువులు, మనుషుల ప్రాణాలు తీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ నది నల్గొండకు విషాన్ని మోసుకెళ్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఎవరు ఏమన్నా మూసీ నది ప్రక్షాళన చేస్తున్నామని స్పష్టం చేశారు.

హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేందుకే ఈ ప్రాజెక్టు అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రపంచ దేశాల్లోనే హైదరాబాద్‌కు గొప్ప పేరుందని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఏడాదికి 3 శాతం జనాభా హైదరాబాద్‌కు వలస వస్తోందని గణాంకాలతో సహా వివరించారు. తాగు నీటి అవసరాలు అంతకంతకూ పెరుగుతున్నాయని చెప్పారు. వేసవి వచ్చిందంటే సచివాలయం ఎదుట నిరసనలు ఉండేవని గుర్తు చేసుకున్నారు. పీజేఆర్ పోరాటంతోనే హైదరాబాద్‌కు మంజీరా జలాలు వచ్చాయన్నారు.

హైదరాబాద్‌కు దాహార్తి తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనన్నారు సీఎం రేవంత్ రెడ్డి. నల్గొండ ప్రజల కోరిక మేరకే మూసీ ప్రక్షాళన చేస్తున్నామని వివరించారు. మూసీ ప్రక్షాళనపై ఎవరు అడ్డం పడ్డా, ముందుకెళ్తున్నామన్నారు. మూసీ కాలుష్యం నుంచి నల్గొండ ప్రజలకు విముక్తి కల్పిస్తామని చెప్పారు. మూసీలో హైదరాబాద్ డ్రైనేజీ కలవకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మూసీ పునరుజ్జీవంతో హైదరాబాద్‌కు తాగునీరు అందుతుందన్నారు. నల్గొండ ఫ్లోరైడ్ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

కొందరు తాటిచెట్టులా పెరిగినా బుద్ధి మాత్రం పెరగలేదంటూ ప్రతిపక్ష నేతకు చురకలంటించారు. మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలు తీసుకు రావట్లేదన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచే హైదరాబాద్‌కు గోదావరి జలాలు వస్తున్నాయని వివరించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కట్టింది కాంగ్రెస్ పార్టీనేనని గుర్తు చేశారు. ప్రాణహిత-చేవెళ్లతో రంగారెడ్డి జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. త్వరలో మహారాష్ట్ర వెళ్లి అక్కడి సీఎంతో మాట్లాడతానన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణంపై వారితో చర్చలు జరుపుతామని తెలిపారు.

పదేళ్లలో మూసీ ప్రక్షాళనపై కేసీఆర్ ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. మూసీ నది ప్రక్షాళన హైదరాబాదులో ఎందుకు చేసుకోకూడదంటూ ప్రతిపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మోదీ, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా తమ తమ రాష్ట్రాల్లోని నదులను ప్రక్షాళన చేసుకోవచ్చా? అంటూ వ్యంగ్యంగా బీజేపీ నేతలను ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనతో కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుందనే వారి భయమన్నారు. మూడు నెలల్లో ప్రపంచ నగరాల్లో హైదరాబాద్‌ను మేటిగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

కాంగ్రెస్ సీఎంల ప్రణాళికల వల్లే హైదరాబాద్ ఈ స్థాయికి చేరుకుందని వివరించారు. కడుపులో విషం పెట్టుకుని ప్రాజెక్టులు ఆపకండంటూ ప్రతిపక్షాలకు ఆయన సూచించారు. కలిసి రండి హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చేసుకుందామంటూ పిలుపునిచ్చారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తమ ప్రభుత్వం తిప్పికొడుతుందన్నారు.

మూసీ పునరుజ్జీవ పథకానికి శ్రీకారంలో భాగంగా గోదావరి డ్రింకింగ్ వాటర్ స్కీమ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ చెరువులను మంచినీటితో నింపేలా ప్రణాళికలు రూపొందించారు. గోదావరి డ్రింకింగ్ వాటర్ స్కీమ్ ఫేజ్ ?? మరియు %×××% పథకాలకు ప్రణాళికలు సిద్ధం చేశారు. రూ.7,658 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ ప్రాజెక్టును ప్రభుత్వం చేపడుతుంది. రెండేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న సంగతి తెలిసిందే.

# బద్వేలులో వైసీపీ అన్నదాత పోరు

బద్వేలు ఉదయం ప్రతినిధి



రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు యూరియా, విత్తనాలు అందుబాటులో లేకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ఆర్థిక సాయాన్ని అందించకపోవడంపై తీవ్రంగా స్పందించిన మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు "అన్నదాత పోరు" కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టింది. బద్వేలు పట్టణంలో నాలుగు రోడ్ల కూడలిలోని జడ్పీహెచ్ స్కూల్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించబడింది. బ్లాక్ మార్కెట్‌కి తరలిపోతున్న యూరియాను అడ్డుకోవాలి, రైతులకు సరిపడే ధరలకే యూరియా అందుబాటులోకి తీసుకురావాలి, గిట్టుబాటు ధరలు కల్పించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ ర్యాలీలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ , రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి పాల్గొని ఆర్డీవో చంద్రమోహన్ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ మీడియాతో మాట్లాడుతూలి

రైతులు సంక్షోభంలో ఉంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు గానీ, వ్యవసాయ మంత్రిగా అచ్చెన్నాయుడుకు గానీ ఏ మాత్రం చీమకుట్టినట్టయినా లేదు. రైతులు క్యూలో నిలబడితే దాన్ని బఫే భోజనంతో పోల్చిన అచ్చెన్నాయుడు అసలు మంత్రి పదవిలో కొనసాగేందుకు అర్హుడేనా? రైతులు ఇబ్బందులు ఉంటే ఆయనకు భోజనం గుర్తుకు రావడం దౌర్భాగ్యం.

చేసిన తప్పిదాలకు లెంపలేసుకుని రైతులకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి, కష్టాలు వారిపట్ల మానవత్వం చూపించాల్సింది పోయి.. ఇంకా అవమానపర చడం దారుణం. రాష్ట్రానికి వచ్చిన ఎరువుల్లో అధికభాగం ప్రైవేటుకు మళ్లించడం వల్లే ఈ సమస్య వచ్చిందని అచ్చెన్నాయుడే స్వయంగా చెప్పాడు.

సహజంగా రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను 50 శాతం ప్రభుత్వం ఆధీనంలోని మార్క్ ఫెడ్ కు 50 శాతం ప్రైవేటుకు కేటాయిస్తారు. ఈ ఎరువులను మార్కెట్ యార్డుల ద్వారా, పీఏసీఎస్ లు, ఎఫ్పీఓల ద్వారా పంపిణీ చేస్తారు. ప్రైవేటుకు కేటాయించన ఎరువులను ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు పంపిణీచేస్తారు. పద్ధతి ప్రకారం ఇలా జరగుతుంది.మరి అలాకాకుండా, మార్క్ ఫెడ్ కు ఇవ్వాల్సిన 50శాతం ఎరువులను తగ్గించి, ప్రైవేటుకు కేటాయించడం అత్యంత దుర్మార్గం.ప్రైవేటుకు ఇచ్చిన యూరియాను బ్లాక్ చేసి, బస్తా రూ.270 ఉంటే, దాన్ని రూ.450-600కు అమ్ముతున్నారు. అంటే ఒక్కో బస్తామీద రూ.200 నుంచి రూ.300 వరకూ అధికం. రైతుల్ని పీల్చి పిప్పి చేసి, అధిక ధరలకు యూరియాను అమ్మి వసూలుచేసిన ఆ సొమ్ము ఎవరి జేబులోకి చేరింది?ఏటా 6-7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వినియోగం ఉంటుంది. ఇందులో ప్రైవేటుకే ఎక్కువ పోయింది. అంటే ఒక్కో బస్తామీద రూ.200-300 వేసుకుంటే.. వీళ్లు రైతుల్ని పిండేసి ఎంత సంపాదించారో అర్థంచేసుకోండి.దాదాపుగా రూ.250 నుంచి రూ.300 కోట్ల వరకూ స్కాం చేశారు..వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇద్దరూ కూడా రాష్ట్రంలో ఎరువుల కొరతలేదని, గతంలో కన్నా ఎక్కువే ఇచ్చామని చెప్తున్నారు. గతంలో కన్నా యూరియా సహా ఎరువులు ఇస్తే.... రైతులకు ఎందుకు దొరకడంలేదు.సాగు విస్తీర్ణం కూడా ఈ ఖరీఫ్ సీజన్లో తగ్గినప్పుడు, ఎరువుల లభ్యత ఎందుకు లేదు? పై రెండు విషయాలను చూస్తే ఎరువులను బ్లాక్ తరలించి.. సొమ్ము చేసుకయున్నారని సులభంగా అర్థం చేసుకోవచ్చు.సమస్య ప్రైవేటు వ్యక్తుల నుంచి వస్తుందని అనుకున్నప్పుడు వెంటనే ప్రభుత్వ విభాగమైన మార్క్ ఫెడ్ కు కేటాయింపులు ఎందుకు చేయలేదు?మా ప్రభుత్వంలో పెట్టిన గ్రామ, వార్డు సచివాలయాలు, ఆర్బీకేల సిబ్బంది ప్రతి గ్రామంలోనూ ఉన్నారు కదా? వారి సేవలను ఎందుకు వాడుకోలేదు?గతంలో మేం చేసినట్టుగా, ఆర్బీకేల ద్వారా ఎరువుల పంపిణీ ఎందుకు చేపట్టలేదు?బయట మార్కెట్ కన్నా రూ.50 తక్కువమే వైయస్సార్సీపీ హయాంలో సప్లై చేశాం. అలా ఎరువుల కంపెనీలతో ఎందుకు మాట్లాడుకోలేదు?రైతులకు ఎరువులు అందించడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారు. యూరియా బస్తాలు బస్తాలుగా బ్లాక్ మార్కెట్ కు తరలిపోతుంటే కళ్ళు మూసుకున్నారు. ఎరువులు దొరక్క రైతు పంటను పాడుచేసుకోవాల్సిన దుస్థితి రావడం... చంద్రబాబు పాలనలో జరిగిన ఘోర వైఫల్యం.ఎరువులను టీడీపీ వాళ్లే దారి మళ్లించి అధిక ధరకు అమ్ముకుంటున్నారు. మరోవైపు ప్రైవేటు వ్యాపారులు నల్ల బజారుకు తరలించి, వాటిని బ్లాక్ చేస్తున్నారు. అక్రమ నిల్వలపై తనిఖీలు లేవు. ఎవ్వరి మీదా చర్యలు లేవు.చంద్రబాబుకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ అన్నారు., కానీ, రైతులకు గతంలో సులభంగా దొరికే యూరియా బస్తా కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇంత అధ్వానంగా ప్రభుత్వాన్ని నడుపుతారా? బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ పరిస%ౖౖ

# జీఎస్టీ తగ్గింపు ఫలాలు దక్కేది ఏవరికి?

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వద్దేపల్లి హనుమంతు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




ఎట్టకేలకు జీఎస్టీ రేట్లలో మార్పులు సాకారమయ్యాయి పన్ను శ్లాబులు రెండుకు తగ్గాయి. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు నిస్సందేహంగా దేశానికి మేలుచేసేవే. అయితే, ప్రజలకు పూర్తిగా లబ్ధి చేకూరాలంటే- పన్నురేట్లకు సమాంతరంగా ఆయా వస్తువుల ధరలు కూడా తగ్గాలి. అంటే, ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిన ఫలితం వస్తువు ఖరీదు తగ్గడం ద్వారా వినియోగదారుడికి చేరాలి.

జీఎస్టీ పరోక్ష పన్ను కాబట్టి పన్ను చెల్లించే వ్యాపారులు దాన్ని వినియోగదారుల నుంచి వసూలు చేస్తారు. ఉదాహరణకు ఒక వస్తువు ధర వంద రూపాయలు, దీనిపై జీఎస్టీ 12శాతం అనుకుంటే, వ్యాపారి వినియోగదారు నుంచి రూ.112 వసూలు చేసి, ప్రభుత్వానికి పన్నెండు రూపాయలు చెల్లిస్తాడు. ఇప్పుడు ఆ వస్తువుపై జీఎస్టీ 5శాతానికి తగ్గుతుంది కాబట్టి, వినియోగదారుల నుంచి వ్యాపారి రూ.105 మాత్రమే తీసుకోవాలి. జీఎస్టీ రాకముందు వస్తువులపై కేంద్ర ప్రభుత్వ ఎక్సైజ్ సుంకం, రాష్ట్రాలు విధించే వ్యాట్ ఉండేవి. ఇలాంటి బహుళ పన్నుల వ్యవస్థలో కేంద్రం లేదా రాష్ట్రాలు తగ్గించే పన్నుల మూలంగా వస్తువుల ధరలు తగ్గాయో లేదో తెలుసుకునే సౌలభ్యం వినియోగదారులకు ఉండేది కాదు. కానీ, జీఎస్టీ వచ్చిన తరవాత అలా పరిశీలించి నిర్ధారించుకోవడానికి అవకాశం లభించింది. అటకెక్కిన అథారిటీవస్తువు ఖరీదులో ముడి సరుకుల ధరలు, తయారీకి అయ్యే ఖర్చు, దాన్ని వినియోగదారుడి దగ్గరికి చేర్చడానికి అయ్యే వ్యయం అన్నీ కలిసి ఉంటాయి. ద్రవ్యోల్బణం తదితర కారణాలతో ఇవన్నీ పెరగవచ్చు. కానీ, ఇవి క్రమేపీ పెరిగే ఖర్చులే తప్ప ఒక్కరోజులో ఎగబాకేవి కాదు. కాబట్టి, తగ్గిన పన్ను రేట్లు ఏరోజు నుంచి అమలులోకి వస్తాయో ఆరోజు నుంచే వస్తువుల ధరలు తగ్గాలి.

ప్రభుత్వాలు పన్నులను తగ్గించడమే కాకుండా దాని ప్రయోజనాలు వినియోగ దారులకు చేరేలా చూడటంపైనా శ్రద్ధ పెట్టాలి. పరోక్ష పన్నుల భారాన్ని అంతిమంగా వినియోగ దారులే భరించాలి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో వసూలైన రూ.22 లక్షల కోట్ల జీఎస్టీ ప్రజలు చెల్లించిందే. ఇప్పుడు రూ.40-60వేల కోట్ల దాకా పన్ను భారాన్ని తగ్గించాలని ప్రభుత్వం నిశ్చయించింది కాబట్టి, ఆ ప్రయోజనం కచ్చితంగా ప్రజలకే అందాలి.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వద్దేపల్లి హనుమంతు అన్నారు.

# పేరూరు గ్రామంలో స్మశాన వాటిక స్థల సమస్యను పరిష్కరించాలి.... టిడిపి నాయకుడు రామనాథరెడ్డి.

ఉదయం న్యూస్ రుద్రవరం.



మండలంలోని పేరూరు గ్రామంలో నెలకొన్న స్మశాన వాటిక స్థల సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని టిడిపి నాయకులు రామనాథరెడ్డి కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అన్ని మతాలకు సంబంధించి స్మశాన వాటికలు ఏటిగట్టు, వంకలు వాగులు ఉన్నచోట ఏర్పాటు చేయడం వల్ల వర్షాకాలంలో ఎవరైనా చనిపోయిన సమయంలో నీరు ప్రవహిస్తూ ఉండడంతో దహన సంస్కారాలు నిర్వహించుకోవడానికి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేరూరు గ్రామంలో హిందూ స్మశాన వాటిక ఉన్న ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టారన్నారు. సంబంధిత కాంట్రాక్టర్లు అక్కడ బ్రిడ్జి నిర్మాణానికి మట్టిని ఉపయోగించుకోవడంతో స్మశాన వాటికకు ఏర్పాటుచేసిన స్థలము లో గుంతలు ఏర్పడ్డాయి అన్నారు. దీంతో దహన సంస్కారాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ సమస్య గురించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లతో చెప్పినప్పటికీ వారు ఇంతవరకు ఎటువంటి పనులు చేపట్టలేదు అన్నారు. స్మశాన వాటిక సమస్యపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకువెళ్లామని ఆమె కూడా సానుకూలంగా స్పందించారని త్వరలోనే సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లు వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

# సిఏఆర్ హెడ్ క్వార్టర్‌లో పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి మొక్కలు నాటిన

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో భరోసా సెంటర్ ఆవరణలో సఖి సెంటర్ ఆవరణలో మొక్కలు నాటారు.నాటిన ప్రతి మొక్కను జియో ప్యాకింగ్ చేయవలసిన బాధ్యత మొక్క నాటిన ఉద్యోగిది.నేటి మొక్కలే రేపటి వృక్షాలు:సమతుల్యమైన ఆహ్లాదకరమైన వాతావరణం గురించి మొక్కలు చాలా ముఖ్యంభావితరాలను దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటాలి.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. జిల్లాలో ఒక ఉద్యోగి ఒక మొక్క,ఏక్ పెడ్ మాకే నామ్ తల్లి పేరున ఒక మొక్క, కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సిపి కార్యాలయం, సిఏఆర్ హెడ్ క్వార్టర్ ఏసిపి, సర్కిల్ కార్యాలయాలు, మరియు ప్రతి పోలీస్ స్టేషన్లో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు.పరిశుభ్రత, పచ్చదనము, ఆహ్లాదకరమైన వాతావరణము గురించి మొక్కలు చాలా ముఖ్యం అందులో భాగంగా కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి 1250, మొక్కలు నాటడం జరిగింది. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈనాటి మొక్కలే రేపటి వృక్షాలని భావితరాలకు ఆహ్లాదకరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటి సంరక్షించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రత పచ్చతనముతో ఆహ్లాదకరంగా ఉంచాలని అధికారులకు సూచించారు.నాటిన ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సిహెచ్ కుషాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణ చందర్, రాజేష్, విష్ణు ప్రసాద్, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, ఎస్బి ఎస్ఐలు బాలకృష్ణ, మహేష్, ఆర్ఎస్ఐలు పుష్ప, బాలకృష్ణ, సాయి ప్రసాద్, సాయి చరణ్, రంజిత్, సీసీ నితిన్ రెడ్డి, చిన్నకోడూర్ ఎస్ఐ సైఫ్ అలీ, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.

ఉదయం
ఎడిటర్ : సి. శేఖర్ యం


# యూరియా అధిక ధరలకు విక్రయిస్తే దండన తప్పదు

**రాయచోటి, సెప్టెంబర్ 9:(ఉదయం ప్రతినిధి)**



యూరియాను మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తే దండన తప్పదని యూరియా పై కృత్రిమ కొరత కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ హెచ్చరించారు మంగళవారం రాయచోటి కలెక్టరేట్లో సహజ ఎరువులు మరియు నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించా లని సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలోని తంబళ్లపల్లె నియోజకవర్గం లోని ములకలచెరువు మండలం సోంపల్లి లో నానో ఎరువులు, జీవన ఎరువులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో పాటు మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో రైతులకు యూరియా కొరత లేకుండా సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు రైతుల అవసరానికి మించి 4000 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందని, అదనంగా 1000 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నదని, అవసరమైతే మరిన్ని టన్నులు యూరియా ను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా పేర్కొన్నారు.యూరియా అధికంగా ఉపయోగించడం వల్ల భూమి సారాన్ని తగ్గించి భవిష్యత్తు తరాలకు నష్టాన్ని కలుగజేస్తుంది" అని కలెక్టర్ హెచ్చరించారు. కందిపంటలకు యూరియా అవసరం లేదని, ప్రతి పంటకు అవసరమైనంత మేరకే వాడాలని సూచించారు.ప్రైవేట్ షాపుల్లో అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు"ప్రైవేట్ షాపుల్లో యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే వెంటనే ఫిర్యాదులు చేయాలి. రైతులు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలి. ఎవరైనా అధిక రేటుకు కొనుగోలు చేసినట్లు సాక్ష్యాలు ఉంటే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం" అని కలెక్టర్ స్పష్టం చేశారు.ఫిర్యాదులకు 08561293006 నంబర్‌ను అందుబాటులో ఉంచారు. రైతుల పేర్లు గోప్యంగా ఉంచుతామని, దుకాణాల లైసెన్సులు రద్దు చేసే వరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.రైతు సేవా కేంద్రాల ద్వారానే ఎరువులు కొనుగోలు చేయండి.రైతులు ఎల్లప్పుడూ రైతు సేవా కేంద్రాల ద్వారానే సరసమైన ధరకు ఎరువులు కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఎకరానికి అవసరమైనంత యూరియా జిల్లాలో లభ్యమవుతోంది. రైతులు అధిక వినియోగం చేయకూడదు. సహజ పద్ధతులు, నానో యూరియా వినియోగం ద్వారా నేల సారం కాపాడుకోవాలి" రైతులకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఆదర్శంగా నిలిచిన రైతు.వేపూరి కోట పంచాయతీ రైతు అశోక్ కుమార్, కలెక్టర్ పిలుపు మేరకు టమోటాకు బదులుగా పసుపు బంతి పూల పంట వేసి ఐదు ఎకరాల నుంచి 10 లక్షల ఆదాయం పొందారని ఉదహరిస్తూ, ఇతర రైతులు కూడా ఇలాంటి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని కలెక్టర్ కోరారు.సహజ పద్ధతుల ద్వారా నేలసారం.రైతులు కూడా ప్రయోగాత్మకంగా వరి పంటతో పాటు నవధాన్యాలు వేసి, నీరు కొన్ని రోజులు ఆపిన తరువాత అవి సహజ ఎరువులుగా మట్టిలో కలసి, కలుపు పెరుగుదలను అడ్డుకోవడంతో పాటు నేల సారం పెరిగిందని కలెక్టర్ వివరించారు.మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి మాట్లాడుతూ రసాయన ఎరువులు, యూరియా ఎక్కువగా వాడడం వల్ల పంట ఎక్కువగా వస్తుందనేది అపోహ మాత్రమే నని ఇది శాస్త్రీయంగా కూడా నిజమని తేలిందని అన్నారు. యూరియా వినియోగం అనేది పంటకి ఎంత అవసరమో అంత మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రదీప్, ఎంపీడీవో హరి నారాయణ,జిల్లా వ్యవసాయ,

ఉద్యాన శాఖ, మండల వ్యవసాయ అధికారులు ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.లిటాప్ గ్రేడ్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 8 రూపాయలుగా నిర్ణయం.సెకండ్ గ్రేట్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 7 రూపాయలుగా ధరలు నిర్ణయించడం అయినదని కలెక్టర్ తెలిపారు బొప్పాయి గిట్టుబాటు ధరలపై ఉద్యాన మార్కెటింగ్ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.టాప్ గ్రేడ్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 08 రూపాయలుగా నిర్ణయించబడిందని, సెకండ్ గ్రేట్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 07 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.ఎవరైనా ట్రేడర్లు తక్కువ ధరకు అమ్మితే వారిపై ఫిర్యాదు చేసేందుకు కంట్రోల్ రూమ్ను సంప్రదించవచ్చని రైతులకు సూచించారు.

# ప్రజల్లో చైతన్యం నింపిన కాళోజీ

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రజాకవి కాళోజీ నారాయణరావు తన కవిత్వం, రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పద్మవిభూషణ్, ప్రజాకవి కాళోజి నారాయణరావు 111వ జయంతి ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజి తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని, ప్రజా అవసరాల కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. తెలంగాణ భాష, సాహితీ సేవకు అంకితమయ్యారని, అణిచివేత, అన్యాయాలపై ధిక్కారస్వరం వినిపించారని అన్నారు. కాళోజి మార్గాన్ని అనుసరించి ప్రజలకు సేవ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అనితా అక్క ఆ యువకుల తిక్క? చూడూ అక్క..!

**రాజమండ్రి, ఉదయం న్యూస్**



పోలీసుల పైకి దాడికి దిగిన యువకులు నిస్సహాయ స్థితిలో ఉన్న నైట్ డ్యూటీ కానిస్టేబుల్స్,మత్తులో ఏకంగా కానిస్టేబుల్ పై దాడికి దిగిన యువకులు దృశ్యాలు వైరల్?కోటిపల్లి బస్టాండ్ సోనోవిజాన్ వీధిలో రాత్రి కుర్రోళ్ళు మద్యం మత్తులో వీరంగం.పోలీసుల పై దాడి సంఘటన చూసి ఆశ్చర్య పోతున్న ఏపీ ప్రజలు.రక్షణ భటులకే రక్షణ కరువయ్యే అంటు గుస గుసలు వినిపిస్తున్నాయి.ఏకంగా ఏపీ హోమ్ మినిస్టర్ పై సెటైర్లు వేస్తున్న ఏపీ ప్రజలు.మొదటగా మీరు పోలీసులకు రక్షణ కల్పించండి అంటు ఘాటు వ్యాఖ్యలు.

# ఆర్డీవో కార్యాలయం వద్దకు రైతులు, నేతలు రాలి

**పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ ,అలూరు ఎమ్మెల్యే విరుపాక్షి**

**గిట్టుబాటు ధర లేక అప్పులు తీర్చే దారి కనిపించక రైతన్నలు ఆత్మహత్యలు**

**పత్తికొండ నూర్: (ఉదయం న్యూస్)**





రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం చేతకాని సీఎం డౌన్ డౌన్ అంటూ పత్తికొండ మార్మోగింది. వైయస్సార్సీపి పిలుపుమేరకు అన్నదాత పోరులో పాల్పంచుకునేందుకు రైతులు ఉప్పెనలా వచ్చారు.పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ,ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఆధ్వర్యంలో రైతులు ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై నినాదాలు చేస్తూ హెూరెత్తించారు. పట్టణంలో ర్యాలీ చేసేందుకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో ఆర్డీవో కార్యాలయం వద్దకు రైతులు, నేతలు చేరుకుని ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు .గిట్టుబాటు ధర లేక అప్పులు తీర్చే దారి కనిపించక రైతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటే వారిపైనే కేసులు పెట్టడం రాక్షసత్వం కాదా అని ప్రశ్నించారు. గత జగనన్న పాలనలో ఎప్పుడైనా రైతులు రోడ్డెక్కి ఆందోళన చేసిన సంఘటనలు ఉన్నాయా అని ప్రశ్నించారు. రైతు సమస్యలు పరిష్కరించలేక పోతే వ్యవసాయ శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఎమ్మెల్యే విరుపాక్షి డిమాండ్ చేశారు.రైతులు తమకు గిట్టుబాటు ధర కల్పించాలని అధికారులకు విన్నవించుకునేందుకు వస్తే పోలీసులు డ్రోన్లు ఉపయోగించి కేసులు పెడతామని భయపెడుతున్నారని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఆరోపించారు.ఎవరెన్ని ఆంక్షలు విధించినా కేసులు పెట్టినా రైతుల పక్షాల నిలబడి పోరాడేందుకు జగనన్న ఆధ్వర్యంలో మేము సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు. రైతు వ్యతిరేక కూటమి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటించిన సినిమాకు టికెట్ ధర పెంచి నిర్మాతలకు లాభం చేకూర్చడం తెలుసుగాని, రాష్ట్రంలోని రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం తెలియదా అని ప్రశ్నించారు. రైతులు సుభిక్షంగా ఉంటే రాష్ట్రం బాగుంటుంది అని భావించి పాలన అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గం పరిశీలకులు రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి, మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశికళ,మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ,ఎంపీపీ నారాయణ దాస్, పత్తికొండ,ఆలూరు నియోజవర్గంలోని రైతులు, రాష్ట్ర కమిటీ నాయకులు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా కమిటీ నాయకులు, మండల కన్వీనర్లు, మండలం నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ను కలిసిన వెల్ఫేర్ అసిస్టెంట్లు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ల ప్రమోషన్ ఛానల్ విషయంపై ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి ను మంగళవారం రోజున వెల్ఫేర్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు పులిశేఖర్ ఆదోని నందు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వెల్ఫేర్ అసిస్టెంట్లు ఎమ్మెల్యే పార్థసారథి కు పూల మొక్కను అందజేసి శాలువాను కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం జిల్లా అధ్యక్షులు పులిశేఖర్ ఎమ్మెల్యే తో మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని వారు తెలియజేశారు.వెల్ఫేర్ అసిస్టెంట్ కు సంబంధించి ప్రమోషన్ ఛానల్ మరియు ప్రమోషన్స్ తో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వెల్ఫేర్ అసిస్టెంట్స్ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల గురించి ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి కు వివరించారు.మాతోపాటు వచ్చిన ఇతర డిపార్ట్మెంట్ వాళ్లకు అందరికి ప్రమోషన్స్ ఇవ్వడం జరిగిందని కాని మాకు ఇంతవరకు కనీసం ప్రమోషన్ ఛానల్ కూడా లేకపోవడం వలన మా వాళ్ళు తీవ్ర నిరాశ నిస్పృహ లో ఉన్నారని వారు ఎమ్మెల్యేకు తెలియజేశారు.గత ఆరు సంవత్సరాలనుండి వర్క్ విషయంలో వెల్ఫేర్ అసిస్టెంట్స్ పాత్ర ఎనలేని విధంగా ఉందని,ప్రమోషన్ ఛానల్ విషయమై వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ మరియు మహిళా పోలీస్ లు గత ఆరు సంవత్సరాల నుంచి నిరంతరాయంగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాము కానీ, ఇంతవరకు మాకు ప్రమోషన్ ఛానల్ కల్పించలేదు.దీనిమీద రాబోవు అసెంబ్లీ సమావేశాలలో చర్చించాలని వారు ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో కర్నూల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ హనుమేష్,వెల్ఫేర్ అసిస్టెంట్స్ వీరేష్,లింగన్న,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న బీమా పథకం పునరుద్ధరణ చేయాలి

**గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి డిమాండ్.**

**(చింతపల్లి /అరకులోయ ఉదయం న్యూస్)**



ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చౌడు పల్లి పంచాయతీ గెరిల్ల గడ్డ గ్రామంలో కొర్ర భీమన్న కుమారుడు కొర్ర సీతారాం 35 సంవత్సరాలు తే 8 .9 .2025 పెరల్ స్ట్రోక్ తో బాధపడుతూ చింతపల్లి సిహెచ్ లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్ లో తరలించినప్పటికీ మృతి చెందారని అని అన్నారు మృతి చెందిన కొర్ర భీమన్న కుమారుడు కొర్ర సీతారాం. భార్య దేవుడమ్మ గత సంవత్సరం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు అని అన్నారు కుటుంబంలో భార్యాభర్తలు చనిపోవడంతో ఆ గ్రామంలో విషాద సాయిలు అలుముకున్నాయి ముగ్గురు చిన్న పిల్లలు అనాధలుగా మిగిలిపోయారని ఆ పిల్లలకు చూసేవారు ఎవరు లేరని దిగ్భ్రాంతి కి గురయ్యారు గత పరిపాలనలో టిడిపి ప్రభుత్వం చంద్రన్న బీమా అమలు చేసిందన్నారు 18 సంవత్సరాలు నుండి 60 లోపు కుటుంబంలో ఎంతమంది ఉన్నా కూడా వారందరికీ చంద్రన్న బీమా పథకం అమలు చేసిందన్నారు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెంది తే రెండు లక్షలు రూపాయలు హఠాత్ ప్రమాదం లో మృతి చెందితే ఐదు లక్షలు రూపాయలు నామిని ఎకౌంట్లో నెల 15 రోజుల్లో జమ చేసేవారు అన్నారు మృతి చెందిన వెంటనే తక్షణం సాయం ఐదు వేల రూపాయలు వెలుగు సిబ్బంది ద్వారాఇచ్చే వారు అని అన్నారు తర్వాత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కుటుంబ యజమానికి మాత్రమే వైయస్సార్ బీమా కల్పించిందని అని అన్నారు . ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైయస్సార్ బీమా కూడా తొలగించిందన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చంద్రన్న బీమా పథకం పునరుద్ధరణ చేసి కుటుంబంలో 18 సంవత్సరాలు నుండి 60 సంవత్సరంలోపు ఉన్న ప్రతి ఒక్కరికి చంద్రన్న బీమా పథకం అమలు చేయాలని అని అన్నారు చంద్రన్న బీమా పథకం లేక తల్లితండ్రులు కోల్పోయి అనాదులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు. ఇప్పటికైనా చంద్రన్న బీమా పథకం అమలు చేయాలని అలాగే కొర్ర సీతారాం కుటుంబానికి చెందిన చిన్న పిల్లలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు మజ్జి రాంబాబు బురిడి నారయనారావు బురిడి రఘురామ్ కె.రాము.కె సత్తి బాబు సేవకులు.జి.జానీ బాబు డేవిడ్ రాజు పిసకమిటి జి అప్పల సోమి కె.రాజు బాబు . సేవకులు జి విజయ్ కుమార్ జి.చిరంజీవి. బి రాజేష్. జి కొత్తన్న. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాకవి పద్మభూషణం కాళోజి నారాయణరావు జన్మదినం అందరికీ ఆదర్శం డిప్యూటీ ఎమ్మార్వో చక్రపాణి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



తెలంగాణ ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణ రావు జయంతి.సందర్భంగా వనపర్తి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జి.చక్రపాణి, గిర్దావర్ పి. వెంకటేశ్వర్లు, సీనియర్ సహాయకులు సరితా రాణి, కార్యాలయ సిబ్బంది మరియు ప్రజలు హాజరై నివాళులు అర్పించారు.

## బుద్ధారం గురుకుల పాఠశాల ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టిన బీఆర్ఎస్.

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఎలుకలు కొరికి ఏడు మంది విద్యార్థినిలకు ఇబ్బంది జరిగిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం అయిన విషయం అందరికీ తెలిసినదే.. విద్యార్థులను పరామర్శించడానికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను దుర్మార్గులన్న గురుకుల ప్రిన్సిపల్ ఆరోగ్యం.ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తాదనే ఆలోచనతో కప్పిపుచ్చుతున్న అధికారులు.నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ లో ఘటన మరువకముందే... నేడు వనపర్తి జిల్లా బుద్ధారంలో మరో ఘటన.గురుకులాలలో చదివే పేద విద్యార్థులు అంటే ప్రభుత్వానికి చిన్న చూపా.పడుకునే గదుల పక్కన నీచమైన వాసనతో బాత్రూంలు..వాటర్ లీకేజీలతో బిల్డింగ్ గోడల పైన పాకరా..గేటు లోపల అధికార పార్టీ నాయకులు, గేటు బయట ప్రతిపక్ష పార్టీ నాయకులు...ఓ వైపు గేటు ముందు విద్యార్థుల పక్షాన బీఆర్ఎస్ ధర్నా చేస్తుండగా అధికార పార్టీ నాయకులతో మంతనాలు జరుపుతున్న ప్రిన్సిపల్.పేద విద్యార్థుల కోసం నాణ్యమైన విద్య, భోజనం అందించాలనే తపనతో కార్పొరేట్ కు దీటుగా కేసీఆర్ వెయ్యి గురుకులాలను ఏర్పాటు చేశారు.ఓ వైపు ప్రభుత్వ నిర్లక్ష్యమైతే మరో వైపు గురుకులాల్లో పిల్లలను నిర్బంధించి,బెదిరించి సరైన సౌకర్యాలు ఇవ్వకుండా చేస్తున్న ప్రిన్సిపాల్..విద్యార్థుల ఇబ్బందులకు కారకురాలైన ప్రిన్సిపల్ ఆరోగ్యం ను సస్పెండ్ చేయాలి..జిల్లా కలెక్టర్ బుద్ధారం గురుకుల బాలికల పాఠశాలలోని బాత్రూములు, డార్మెంటరీ, తలుపులు కిటికీలు సరిగ్గా లేవు, గోడలపై పాకర ఏర్పడ్డది వీటినన్నింటినీ ఖచ్చితంగా చూసి ఏళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి.వారంలోపు లీకేజీలను, చెత్తా చెదారంను,బాత్రూంలను సరి చేయించకపోతే వనపర్తి జిల్లా హెడ్ క్వార్టర్ లో కలెక్టరేట్ ను ముట్టడిస్తాం.BRS జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, గోపాలపేట మండల అధ్యక్షులు బాలరాజు, BRSV జిల్లా అధ్యక్షులు హేమంత్, నర్సింహ వంశం గిరి,ఇమ్రాన్,చంద్రశేఖర్, మతీన్,చిట్యాల రాము, జోహెబ్ శ్రీను, నాగరాజు, కాశినాథ్,జహంగీర్,లాలు, వెంకటేష్, మహేందర్,శివ మరియు బుద్దారం బీఆర్ఎస్ నాయకులు బిళ్ళ కంటి రాజు, వెంకటయ్య హర్యానాయక్, కృష్ణారావు, ఎండీ.గౌస్,లచ్చ గౌడు, ఏషమోని శేఖర్,ఓంకార్,తోళ్ల రవి లక్ష్మయ్య, రాందాస్, రాజు, వాకిటి తిరుపతి,సురేష్, గోపాల్ రావు తదితరులు ఉన్నారు.

# టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ప్రకటనను

## సుప్రీంకోర్టు ముందు ఉంచుతాం: కేటీఆర్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారని వెల్లడి.
పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్,
కాంగ్రెస్‌లో చేరిన వారు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని దురవస్థలో ఉన్నారని వ్యాఖ్య,
గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన పదిమంది శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్వయంగా చెప్పారని, వారిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడి ప్రకటనను తాము సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువెళతామని ఆయన స్పష్టం చేశారు.జడ్చర్లలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిపై చర్యలు తీసుకోవడానికి శాసనసభాపతి ఎందుకు సంకోచిస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు.

# ఉదయాన్నే అస్సలు మంచిది కాదు..




మన మార్నింగ్ ఎంత హెల్దీగా స్టార్ట్ అయితే, డే మొత్తం కూడా అంతే హెల్దీగా ఉంటుంది. అందుకోసం ఉదయాన్నే కొన్ని ఫుడ్స్‌ని అవాయిడ్ చేయడం మంచిది. అవేంటో తెలుసుకోండి. మనం ఉదయాన్నే హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. అప్పుడే పనిచేయడానికి కావాల్సినంత శక్తి, పోషకాలు మనకి లభిస్తాయి. కొంతమంది కొన్ని ఫుడ్స్‌ని హెల్దీగా అనుకుంటారు. వీటిని ఉదయాన్నే తినడం అంత మంచిది కాదు. అలాంటి ఫుడ్స్, డ్రింక్స్ ఏంటో తెలుసుకోండి. బిస్కెట్స్, బ్రెడ్స్.. మరికొంతమంది బిస్కెట్స్, బ్రెడ్స్ తింటారు. ఇది కూడా మంచిది కాదు. దీని వల్ల శక్తి తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ వస్తుంది. దీని వల్ల బిస్కెట్స్, బ్రెడ్స్ తింటే తలనొప్పి కూడా పెరుగుతుంది. దీని వల్ల ఉదయాన్నే శక్తి తగ్గడంతో పాటు అసిడిటీ సమస్యలొస్తాయి.





పాన్ కేక్.. కొంతమంది ఉదయాన్నే పాన్ కేక్స్ తింటారు. చాలా మంది పాన్ కేక్స్ తయారు చేస్తారు. ఎందుకంటే, అవి త్వరగా చేస్తాం. త్వరగానే జీర్ణమవుతాయి. వీటిని తింటే శక్తి తగ్గుతుంది. వీటిని తినగానే ఇంకా స్వీట్ క్రేవింగ్స్ పెరుగుతాయి. కాబట్టి, వీటిని తినకపోవడమే మంచిది. కొంతమంది టీ బదులు జ్యూసెస్ తాగుతారు. ఇది కూడా మంచిది పద్ధతి కాదు. జ్యూస్ చేసేటప్పుడు అందులో పీచు తగ్గిపోతుంది. ఇది రక్తంలో చక్కెర పరిమాణాన్ని పెంచుతుంది. మీరు షుగర్ వేయకపోయినా.. దీని వల్ల బాడీలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్‌కి ఇది మంచిది కాదు. కాబట్టి, పండ్లని జ్యూస్ చేయకుండా అలానే తినాలి. ఇది కూడా ఏదైనా సాలిడ్ ఫుడ్ తీసుకున్నాక తినాలి. ఉదయాన్నే టీ తాగితే అంత మంచిది కాదు. మీరు ఉదయాన్నే టీ తాగితే పొట్టలో యాసిడ్స్ పెరుగుతాయి. ఇది బ్లడ్‌లో చక్కెర స్థాయిలను పెంచి గుండెల్లో మంటని, నొప్పి, మలబద్ధకం వంటి సమస్యల్ని తీసుకొస్తుంది. కాబట్టి, ఉదయాన్నే టీ తాగడం అంత మంచిది కాదు.





ఏం తినాలంటే.. ఇప్పటివరకూ ఏం తినకూడదో చూశాం. ఇప్పుడు ఏం తినాలంటే ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉండే ఫుడ్స్ తినాలి.

# అనాసపండుతో ఇలా ప్యాక్ వేస్తే..




అనాసపండు.. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సీ, యాంటీ ఆక్సీడెంట్లు, ఫైబర్ శరీర పనితీరును మెరుగుపరిచేందుకు తోడ్పడుతాయి. జీర్ణ శక్తిని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే మాంగనీసు ఎముకలకు బలాన్ని చేకూరుస్తుంది. పైనాపిల్ మన ఆరోగ్యానికే కాదు.. సౌందర్య సంరక్షణకూ సహాయపడుతుంది. అనాసపండులోని.. బ్రోమెలైన్ చర్మం వాపు, ఎరుపు, వాపు, చికాకును శాంతపరచడానికి తోడ్పడుతుంది. అనానపండు మన సౌందర్య పోషణకు ఎలా సహాయపడుతుందో, పైనాపిల్ ఫేస్ మాస్క్ ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

మెరిపిస్తుంది.. అనాసలో ఉండే విటమిన్ సి మరియు అమైనో యాసిడ్స్ చర్మంలో కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి తద్వారా చర్మం బిగుతుగా, పటుత్వం కోల్పోకుండా చేస్తాయి. అలాగే చర్మంపై పేరుకొనే మృతకణాలను తొలగించి కాంతివంతంగా మారుస్తాయి. ఇందులో ఉండే విటమిన్ సి వల్ల మొటిమలు తగ్గుముఖం పట్టడమే కాకుండా వాటి వల్ల ఏర్పడిన మచ్చలు కూడా క్రమంగా చర్మఛాయలో కలిసిపోతాయి. తేమనందిస్తుంది.. శీతాకాలం చలికారణంగా.. చర్మం త్వరగా పొడిబారుతుంది. చర్మానికి తేమనందించడానికి పైనాపిల్ ఫేస్‌మాస్క్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ ప్యూరీ, రెండు టీస్పూన్ల తేనె, రెండు టీస్పూన్ల ఓట్ మీల్ పౌడర్ మిక్స్ చేసి మెత్తని పేస్ట్‌లా తయారుచేయండి. ఈ మిశ్రమాన్ని మూఖానికి మాస్క్‌లా అప్లై చేయండి. దీన్ని 15 నిమిషాల పాటు ఆరనిచ్చి.. తర్వత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఆ తర్వాత.. మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఓపెన్ పోర్స్ తగ్గాలంటే.. మీరు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బంది పడుతుంటే.. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ ప్యూరీ, రెండు టేబుల్ స్పూన్ల గట్టి పెరుగు, ఓట్ మీల్ పౌడర్ కలిపి మిక్స్ చేయండి. ఈ విశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ఓపెన్ పోర్స్ తగ్గుతాయి. మెరిసే చర్మం కోసం.. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ గుజ్జు, ఒక టేబుల్ స్పూన్ బొప్పాయి గుజ్జు, రెండు టీస్పూన్ల జోజోబా ఆయిల్‌ను మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితంగా మసాజ్ చేయండి. ఆ తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చర్మం మెరుస్తుంది.

# ఈ ఆయిల్ రాస్తే స్ట్రెచ్ మార్క్స్ తగ్గుతాయట..



స్ట్రెచ్ మార్క్స్ అనేవి కడుపుపై మాత్రమే కాకుండా, శరీరంలోని వివిధ భాగాల్లో వస్తాయి. వీటిని దూరం చేసే ఓ బెస్ట్ ఆయిల్ గురించి తెలుసుకుందాం. ఈ ఆయిల్ రాస్తే స్ట్రెచ్ మార్క్స్ తగ్గుతాయట.. ఇవి చర్మం పెద్దగా మారినప్పుడు వస్తుంటాయి. ముఖ్యంగా డెలివరీ అయిన వారు తమ మునుపటి శరీర ఆకృతికి తిరిగి వచ్చినప్పుడు వస్తాయి. మరి ఇలాంటి సమస్యకి దానిమ్మ నూనె పోగొడుతుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఈ నూనెలో ఉన్న పోషకాలు ఏంటి. వీటి వల్ల కలిగే లాభాలేంటో తెలుసుకోండి. యాంటీ ఆక్సిడెంట్స్.. దానిమ్మ గింజల నూనెలో పాలిఫెనాల్స్, ఆంథోసైనిన్స్ సహా యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఎక్కువగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని వృద్ధాప్యం, హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. దీంతో మీ చర్మంపై ఒత్తిడి కూడా తగ్గుతుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మంపై ఉన్న స్ట్రెచ్ మార్క్స్‌ని తగ్గిస్తాయి. కొల్లాజెన్.. కొల్లాజెన్ కూడా చర్మ సమస్యల్ని దూరం చేస్తుంది. ఈ పొమోగ్రనేట్ నూనె వాడడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని కనిపించేలా చేసి సాగిన గుర్తులని తగ్గిస్తుంది. కొత్త సమస్యలు రాకుండా సాయపడుతుంది.


కణ పునరుత్పత్తి.. పొమో గ్రేట్ ఆయిల్‌లో ప్యూనిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఒమేగా 5 ఫ్యాటీ యాసిడ్‌గా పనిచేస్తుంది. ఈ ఆమ్లం కణాల పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది. అలాగే, ఇది కొత్త కణాల ఏర్పాటుకి సాయపడుతుంది. ఇది సాగిన గుర్తులని తగ్గిస్తుంది. అందుకోసం సమస్య ఉన్న ప్రాంతంలో ఆయిల్‌కి సర్కిల్ మోషన్‌లో మసాజ్ చేయండి.

చర్మాన్ని హైడ్రేట్.. స్కిన్ హైడ్రేటెడ్‌గా ఉంటే స్ట్రెచ్ మార్క్స్ త్వరగా తగ్గుతాయి. చర్మాన్ని హైడ్రేట్ చేయడంలో పొమోగ్రనేట్ ఆయిల్ కీ రోల్ పోషిస్తుంది. ఇది చర్మాన్ని పొడిగా మార్చదు. స్ట్రెచ్ మార్క్స్‌ని తగ్గిస్తుంది. ఎలా వాడాలి.. స్ట్రెచ్ మార్క్స్‌పై పొమోగ్రనేట్ ఆయిల్‌ని 4, 6 చుక్కల నూనె వేయాలి. తర్వాత సర్కిల్ మోషన్‌లో మసాజ్ చేయాలి. దీనిని రోజుకి రెండు సార్లు మసాజ్ చేయండి. దీంతో పాటు సమాన పరిమాణంలో రోజ్ జోజోబా ఆయిల్ కూడా కలపొచ్చు. ఈ మిశ్రమాన్ని స్ట్రెచ్ మార్క్స్ ప్లేస్‌లో అప్లై చేసి రాస్తే సమస్య త్వరగా తగ్గిస్తుంది.



తోటకూర గింజలు మన డైట్ చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం. ఈ గింజలను ఆహారంగా తీసుకుంటే.. గుండె ఆరోగ్యంగా ఉండటమే కాదు, క్యాన్సర్‌కు కూడా చెక్ పడుతుంది..! తోటకూర ఆకుకూరల్లో రాణి. తోటకూరలో రక్తహీనతను దూరంలో చేసే ఐరన్, ఎముకలను దృఢంగా మార్చే, కండరాల అభివృద్ధికి సహాయపడే పొటాషియం, జింక్, కంటి ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్ ఏ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే.. వారానికి ఒకసారైనా తోటకూరను మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు. తోటకూరే కాదు... తోటకూర గింజల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. తోటకూర

# ఈ గింజలను ఆహారంగా తీసుకుంటే..



గింజలను అమరాంత్ సీడ్స్ అని కూడా పిలుస్తుంటారు. వీటిని చాలా చోట్ల.. అన్నంలానూ తింటూ ఉంటారు. ముఖ్యంగా అమెరికా, మెక్సికోలో ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. తోటకూర గింజల్లో.. విటమిన్లు, ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం, మాంగనీస్, సెలీనియం, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. తోటకూర గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రొటీన్ రిచ్ ఫుడ్స్... తోటకూర గింజల్లో ప్రొటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది జంతు ప్రొటీన్‌లా క్వాలిటీగా ఉంటుంది. ఎదిగే పిల్లలకు ప్రొటీన్ చాలా అవసరం. ప్రొటీన్ కణజాలాలను నిర్మించడానికి, మరరమ్మత్తు చేయడానికి, ఎంజైమ్‌లు, హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. కండర వ్యవస్థను దృఢంగా ఉంచడంలో ప్రొటీన్ల పాత్ర పోషిస్తుంది. ఎముకలు, కండరాలు, చర్మం, రక్తం పెరుగుదలకు ప్రొటీన్ అవసరం. శరీరం బలంగా, ఆరోగ్యంగా ఉండేందుకు, రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకూ ప్రొటీన్ తోడ్పడుతుంది. అమరాంత్ సీడ్స్ గ్లూటెన్ ఫ్రీ. గ్రూటెన్ అలెర్జీ ఉన్నవారు దీన్ని ఆహారంగా తీసుకోవచ్చు.



గట్ ఆరోగ్యానికి మంచిది.. తోటకూర ఆకులు, గింజల్లోనూ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది, పేగుల కదలికలు సక్రమంగా జరిగేలా చూసుకుంటుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారు తోటకూర గింజలు ఆహారంగా తీసుకుంటే త్వరగా తగ్గుతుంది.

గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.. తోటకూర గింజల్లో.. విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. తోటకూర గింజల్లో.. స్టెరాల్స్, ఫైటోస్టెరాల్స్ ఉంటాయి. ఇవి రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. వీటిలోని హై పొటాషియం కంటెంట్ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, హైపర్‌టెన్షన్‌ను నియంత్రిస్తాయి.




యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.. తోటకూర గింజల్లో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని మంటను తగ్గిస్తాయి. శరీరంలో దీర్ఘకాలిక మంట కారణంగా.. గుండె సమస్యలు, స్ట్రోక్, డయాబెటిస్ వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. తోటకూర గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే.. ఈ అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చు.



క్యాన్సర్ ముప్పు తగ్గిస్తుంది.. తోట కూర గింజల్లోని పెప్టైడ్‌లకు యాంటీఇన్ఫ్లమేషన్ గుణాలు ఉంటాయి. ఇవి క్యాన్సర్ నుంచి రక్షిస్తాయని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నారు. తోటకూర గింజల్లోని యాంటీఆక్సిడెంట్లు.. శరీర కణాలను ఫ్రీరాడికల్స్ నుంచి రక్షిస్తాయి.

# పిల్లల జుట్టు తెల్లబడిందా..?





వయస్సు పైబడిన తర్వాత.. జుట్టు తెల్లబడటం సర్వసాధారణమే. కానీ, ఈ రోజుల్లో స్కూల్, కాలేజీకి వెళ్లే పిల్లలకు కూడా జుట్టు రాలడం, జుట్టు నెరవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. చిన్నతనంలోనే జుట్టు తెల్లబడటం చిన్న విషయం కాదు. పోషకలోపం కారణంగానూ ఈ సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. జుట్టు మొదళ్లలో ఉండే.. మెలనోసైట్స్ పనితీరు మందగించినా జుట్టు తెల్లబడుతుంది. వంశపారంపర్యంగా పిల్లలకు తెల్ల జుట్టు వచ్చే అవకాశం ఉంది. పిల్లలు విటమిన్ బి12 లోపం, థైరాయిడ్, ఒత్తిడి,అనీమియా వంటి అరోగ్య సమస్యలతో బాధపడుతుంటే.. తెల్లవెంట్రుకలు వచ్చే అవకాశం ఉంది. పిల్లల్లో తెల్లజుట్టు సమస్యను దూరం చేయడానికి.. ప్రముఖ డాక్టర్ దీక్షా భావ్‌సర్ సావలియా, కొన్ని ఆయుర్వేద చిట్కాలను మనతో పంచుకున్నారు.

ఉసిరి.. ఉసిరి.. విటమిన్ సి స్టోర్ హౌస్, దీనిలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. మీ పిల్లల జుట్టు తెల్లబడితే.. ఉసిరి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. వారి ఆహారంలో ఉసిరి చేర్చండి. తాజా ఉసిరికాయలు, పులియబెట్టిన ఉసిరి రోజూ ఇవ్వండి. మూడు గ్రాముల ఉసిరి పొడిని అర చెంచా నెయ్యిలో మిక్స్ చేసి ఇవ్వండి. గోరువెచ్చని నీళ్లలో ఉసిరి రసం వేసి ఇవ్వండి. మిఠాయి రూపంలో ఉసిరి ఇవ్వండి.మీ పిల్లల హెయిర్ ఆయిల్‌లో ఉసిరి ముక్కలు యాడ్ చేయండి.




నల్ల నువ్వులు.. నల్ల నువ్వులు మెలనిన్ ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. ఇది మెలనోసైట్ పనితీరును మెరుగుపరుస్తుంది. మీ పిల్లల డైట్‌లో నువ్వుల లడ్డూ ఇవ్వండి. నువ్వులలో విటమిన్ బి పుష్కలంగా ఉంటుంది. ఇది తలలో రక్తప్రసరణను మెరుగురపరచి, జుట్టు నెరిసిపోకుండా చేస్తుంది.

ఎండు ద్రాక్ష.. ఎండు ద్రాక్షలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. వీటిలో విటమిన్ సి కూడా ఎక్కువ మొత్తంలో ఉంటుంది. విటమిన్ సి ఐరన్ శోషణకు సహాయపడుతుంది. జుట్టుకు సరైన పోషణను అందిస్తుంది. హెయిర్ ఫాల్, నెరిసిన జుట్టు సమస్యకు చెక్ పెట్టడానికి ఎండుద్రాక్ష సహాయపడుతుంది. ప్రతి రోజూ ఉదయం 5 నానబెట్టిన ఎండుద్రాక్షను మీ పిల్లలకు ఇవ్వండి.

కరివేపాకు.. కరివేపాకులో విటమిన్ ఎ, బి, సి, బి12 ఉంటాయి. ఇవే కాకుండా, కరివేపాకులో ఐరన్, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. కరివేపాకులోని పోషకాలు హెయిర్ ఫాల్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, జుట్టు నెరిసిపోకుండా కాపాడుతుంది, హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహిస్తుంది. ఆవు నెయ్యి.. పిల్లల రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి, హెయిర్ గ్రోత్ ప్రోత్సహించడానికి, తెల్లజుట్టుకు చెక్ పెట్టడానికి.. ఆవు నెయ్యి సహాయపడుతుంది. మీ పిల్లల డైట్‌లో ఆవు నెయ్యి.. చేర్చండి. ఇది మీ చిన్నారుల్లో జీర్ణశక్తిని, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది.

# మార్పులు చేస్తే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..



మీ ఆహారంలో ఈ చిన్న మార్పులు చేస్తే.. షుగర్ ఎప్పుడూ కంట్రోల్‌లో ఉంటుంది..! డయాబెటిస్ ఒక్కసారి వస్తే.. జీవితాంతం దానితో సహజీవం చేయాల్సిందే. మధుమేహాన్ని కంట్రోల్‌లో ఉంచుకోవడం తప్పించి పూర్తిగా తగ్గించలేం. దీర్ఘకాలం పాటు బ్లడ్ షుగర్స్ కంట్రోల్‌లో లేకపోతే.. కిడ్నీలు దెబ్బతినడం, చూపు పోవటం, నాడులు దెబ్బతినటం, పాదాల మీద పుండ్లు పడటం వంటి తీవ్ర దుష్ప్రభావాలకు దారితీస్తుంది. క్రమం తప్పకుండా మందులు వేసుకోవటం, వ్యాయామం చేయటం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం, బరువును అదుపులో ఉంచుకోవటం ద్వారా వీటి బారినపడకుండా కాపాడుకోవచ్చు. షుగర్ పేషెంట్స్ ముఖ్యంగా వారి ఆహారంపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. మీ ఆహారంలో రక్తంలో చక్కెర స్థాయిలు క్రంట్రోల్ ఉంచేవాటినే ఎంచుకోవాల్సి ఉంటుంది. మీ డైట్ చిన్న మార్పులు చేసుకుంటే.. పెద్ద వ్యత్యాసాలే కలిగిస్తాయి. మీ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచే ఆ మార్పులు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.



మనం వంట చేసే విధానం.. ఆహారంలోని పోషక విలువలను మారుస్తుంది. మీ షుగర్ పేషెంట్ అయితే.. వేయించిన ఆహారానికి బదులుగా, ఉడకబెట్టిన ఫుడ్స్ తినడానికే ప్రాధాన్యం ఇవ్వండి. ఆహారం వేయిస్తే.. దాన్నిలో పోషక విలువలు తగ్గుతాయి, క్యాలరీలు కూడా పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్ పోషకాలు సమృద్ధిగా ఉండే, క్యాలరీలు తక్కువగా ఉండే ఫుడ్స్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



ఫ్రూట్ జ్యూస్‌కు బదులు.. పండ్లు తినండి.. షుగర్ పేషెంట్స్ పండ్లు తినకూడదనే అపోహ చాలామందికి ఉంటుంది. అయితే, దయాబెటిక్స్ మితంగా పండ్లు తీసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే పండ్లు ఎంచుకొని తినాలని అంటున్నారు. విటమిన్ సి సమృద్ధిగా ఉండే.. పండ్లు బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాదు, కొందరు పండ్లు తినడానికి బదులు.. ఫ్రూట్ జ్యూస్‌లు తాగడానికే ఇష్టపడుతుంటారు. పండ్ల రసాలలో ఫైబర్ ఉండదు. అలాగే, ఒక గ్లాసు ఫ్రూట్ జ్యూస్ చేయడానికి ఎక్కువ పండ్లు అవసరపడతాయి. దీంతో షుగర్ ఇన్‌టేక్ పెరుగుతుంది. షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి.. పండ్లు తినడమే బెస్ట్ ఆప్షన్ అని నిపుణులు సూచిస్తున్నారు.




కుక్కీలు, చిప్స్ బదులు స్నాక్స్‌గా నట్స్.. చాలామంది స్నాక్స్ టైమ్‌లో కుక్కీస్, చిప్స్ తినడానికి ఇష్టపడుతుంటారు. అయితే, వీటిలో చక్కెర, క్యాలరీలు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ పేషెంట్స్‌కు హాని చేస్తాయి. మీరు స్నాక్స్ టైమ్‌లో కుక్కీలు, ఫ్రైడ్ ఫుడ్స్‌కు బదులు.. నట్స్ తీసుకోండి. నట్స్, విత్తనాల్లో పోషకాలు అధికంగా ఉంటాయి. మీ స్నాక్స్ టైమ్‌లో బాదం, వాల్‌నట్, వేరుశెనగ, పిస్తా వంటి నట్స్ తీసుకోండి. శుద్ధి చేసిన ధాన్యాల కంటే తృణధాన్యాలు మంచివి.. తృణధాన్యాలు షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తాయి. మధుమేహం ఉన్నవారు.. తృణధాన్యాలు తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉండటంతో పాటు గుండె సమస్యల ముప్పు కూడా తగుతుందని పరిశోధనలు పేర్కొన్నాయి. మీ ఆహారంలో వైట్ రైస్, మైదాకు బదులుగా బ్రౌన్ రౌస్, ఓట్స్, హోూల్ వీట్, మిల్లెట్స్ వంటివి తీసుకోండి. ఇవి మీ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతాయి.



# ఫ్యాన్స్‌కి అంకితం..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2: ది రూల్' చిత్రం దుబాయ్ వేదికగా జరిగిన సైమా అవార్డ్స్‌లో సత్తా చాటింది. ఈ సినిమా ఏకంగా 5 విభాగాల్లో అవార్డులు గెలుచుకుంది. ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా బన్నీ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, క్రెడిట్ మొత్తం సుకుమార్ టీమ్‌కు చెందుతుందని తెలిపారు. అభిమానుల ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతూ అవార్డులను వారికి అంకితం చేశారు.

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ బండ్రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ మూవీ 'పుష్ప'. గతేడాది డిసెంబర్ లో రిలీజైన 'పుష్ప 2: ది రూల్' చిత్రం ఇప్పటికే ఎన్నో అవార్డులు, రివార్డులను సొంతం చేసుకుంది. తాజాగా పుష్ప ఖాతాలోకి మరికొన్ని పురస్కారాలు వచ్చి చేరాయి. దుబాయ్ వేదికగా జరిగిన 'సైమా అవార్డ్స్' లో ఈ చిత్రం సత్తా చాటింది. అత్యధికంగా 11 నామినేషన్లు దక్కించుకున్న 'పుష్ప 2'.. ఏకంగా 5 విభాగాల్లో అవార్డులు అందుకుంది. అల్లు అర్జున్ బెస్ట్ యాక్టర్ గా అవార్డ్ స్వీకరించారు. దీనిపై బన్నీ తాజాగా సోషల్ మీడియాలో స్పందించారు.

'పుష్ప 2: ది రూల్' సినిమాకి గాను 'సైమా' ఉత్తమ నటుడిగా అవార్డ్ అందుకున్నందు అల్లు అర్జున్ సంతోషం వ్యక్తం చేశారు. క్రెడిట్ మొత్తం దర్శకుడు సుకుమార్ అండ్ టీంకి చెందుతుందని పేర్కొన్నారు. వరుసగా మూడు సైమా అవార్డులు గెలుచుకున్నందుకు చాలా హ్యాపీగా ఉందని చెప్పిన బన్నీ.. ఈ పురస్కారాలను తన అభిమానులకు అంకితం చేస్తున్నానని ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా దుబాయ్ లో సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ అందుకుంటున్న ఫోటోలను షేర్ చేశారు.

"నిరంతరమైన ప్రేమ, గుర్తింపు ఇస్తున్నందుకు సైమాకి ధన్యవాదాలు. వరుసగా 3 సైమా అవార్డులను గెలుచుకోవడం నిజంగా చాలా గౌరవంగా భావిస్తున్నా. నామినేషన్స్ పొందినవారందరికీ, విజేతలకు నా అభినందనలు. దీన్ని సాధ్యం చేసినందుకు నా దర్శకుడు సుకుమార్, నటీనటులు, సాంకేతిక నిపుణులు, నిర్మాతలు, మొత్తం పుష్ప సిబ్బందికి ఈ క్రెడిట్ చెందుతుంది. అంచలమైన ప్రేమాభిమానులు చూపిస్తున్న నా ఫ్యాన్స్ కి నేను ఈ అవార్డులను డెడికేట్ చేస్తున్నాను. ఐ లవ్ యూ మై ఆర్మీ" అని అల్లు అర్జున్ పోస్ట్ పెట్టారు.

# డ్యాన్స్ చేయాలనే కోరిక కలిగించావ్

పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్'. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్ బస్టర్ సక్సెస్ తరువాత వీరిద్దరి కలయికలో రూపొందుతున్న ఈ చిత్రంపై అభిమానులు చాలా హోప్స్ పెట్టుకొని ఉన్నారు. ఇప్పటికే బయటకు వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్ ఆకట్టుకున్నాయి. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ వదిలిన స్పెషల్ పోస్టర్ అందర్నీ సర్ప్రైజ్ చేసింది. ఎందుకంటే చాలా కాలం తర్వాత పవర్ స్టార్ డ్యాన్స్ మూడ్ లో కనిపించారు. 'ఉస్తాద్'తో ఫ్యాన్స్ కి ఫుల్ మీల్స్ గ్యారంటీ అని హింట్ ఇచ్చారు. తాజాగా పవన్ డ్యాన్సులపై దేవిశ్రీ ప్రసాద్ స్పందించారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాకి రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తున్నారనే సంగతి తెలిసిందే. తాజాగా దుబాయ్ లో జరుగుతున్న 'సైమా అవార్డ్స్' కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ.. ఉస్తాద్ భగత్ సింగ్ గురించి మాట్లాడారు. ఈసారి పర్ఫార్మన్స్ బద్దలైపోతుందని అన్నారు. ఈ మధ్యనే ఓ పాటను చిత్రీకరించారని చెప్పిన ఆయన.. పవన్ కళ్యాణ్ సూపర్బ్ గా డ్యాన్స్ చేశారని తెలిపారు. హరీష్ శంకర్ అన్ని వర్గాలను ఆకట్టుకునే ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారని, తప్పకుండా అందరినీ నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# 'స్పిరిట్'పై అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చిన వంగా..

అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాలతో బ్లాక్‌బస్టర్లు అందుకున్న సందీప్ రెడ్డి వంగా .. డార్లింగ్ ప్రభాస్‌తో ' స్పిరిట్ ' మూవీ తీయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకి సంబంధించి కొద్ది నెలల క్రితమే అనౌన్స్‌మెంట్ చేసినా ఇప్పటివరకు షూటింగ్ ప్రారంభం కాలేదు. అయితే ప్రభాస్ ఇతర సినిమాలతో బిజీగా ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతున్నట్లు వార్తలొచ్చాయి. ఈ మధ్యలో సందీప్ షూటింగ్ లొకేషన్లు ఎంపిక చేసుకోవడంతో పాటు ఇతర ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తిచేసే పనిలో పడ్డాడు. అయితే ఈ ప్రాజెక్టు ఎప్పుడు మొదలవుతుందో క్లారిటీ లేక ప్రభాస్ ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. అయితే వారందరి ఆకలి తీర్చేలా అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చాడు సందీప్. తాజాగా ఓ టీవీ షోలో పాల్గొన్న ఆయన 'స్పిరిట్' మూవీ సంగతుల్ని షేర్ చేసుకున్నారు. 'స్పిరిట్ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. త్వరలోనే షూటింగ్ మొదలవుతుంది. ఇప్పటికే బీజీఎం పనులు 70శాతం వరకు పూర్తయ్యాయి. 'యానిమల్' టైమ్‌లో కూడా ఇలాగే ముందుగా మ్యూజిక్ వర్క్ పూర్తి చేయడం వల్ల సీన్ అవుట్‌పుట్ ఎలా వస్తుందో క్లారిటీ ఉండేది. ఇది సమయంతో పాటు ప్రొడక్షన్ బడ్జెట్‌ని కూడా ఆదా చేస్తుంది' అని తెలిపారు.



ఇదే కార్యక్రమంలో ప్రభాస్ గురించి మాట్లాడిన సందీప్ డార్లింగ్‌ని ఆకాశానికెత్తేశాడు. 'ప్రభాస్‌లో స్టార్ హీరో అన్న అహం, గర్వం ఎక్కడా కనిపించదు. ఆయన చాలా నిజాయతీపరుడు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా కోపం ప్రదర్శించదు. నేను అనుకున్న దానికంటే ఎక్కువగానే 'స్పిరిట్' మూవీకి సహకరిస్తున్నాడు. ఈ మూవీలో ప్రభాస్‌ని రెండు విభిన్న పాత్రల్లో చూపించనున్నాం. ఒకటి పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ కాగా.. రెండోది ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో మాఫియా డాన్. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలోనే ఈ ప్రాజెక్టుని పట్టాలెక్కిస్తాం' అని సందీప్ తెలిపాడు. ప్రభాస్ తన కెరీర్లో ఇప్పటివరకు పోలీస్‌గా కనిపించకపోవడంతో ఆయన లుక్ ఎలా ఉంటుందా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక మాఫియా డాన్‌గా 'బిల్లా'లో కనిపించగా.. ఇందులో ఆ రోల్‌ని సందీప్ ఎలా డిజైన్ చేశాడా అన్నది ఉత్కంఠ రేపుతోంది. మొత్తంగా హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం ప్రభాస్‌కి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'ది రాజా సాబ్' మూవీ డిసెంబర్ 5న రిలీజ్ అవుతుందని మేకర్స్ తొలుత ప్రకటించినా పోస్ట్ ప్రొడక్షన్ పనుల ఆలస్యం వల్ల సంక్రాంతికి షిఫ్ట్ అయింది. ఈ మూవీని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల చేయనున్నారు. 'ఫౌజీ' 2026 సమ్మర్‌లో రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది.

# అక్కినేని నిర్మాణంలో అల్లరోడి సినిమా..



ఫస్ట్ సినిమా పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్న అల్లరి నరేష్.. తనదైన హాస్యంతో కామెడీ కింగ్ అనిపించుకున్నారు. అయితే కేవలం కామెడీకే పరిమితం కాకుండా, నవరసాలను పండిస్తున్నారు. గత కొన్నేళ్లుగా ప్రేక్షకులకు తనలోని మరో కోణాన్ని పరిచయం చేస్తూ వస్తున్నారు. కాకపోతే కొంతకాలంగా ఆశించిన విజయాలను సాధించలేకపోతున్నారు. స్ట్రాంగ్ కంబ్యాక్ కోసం కష్టపడుతున్న అల్లరోడు.. బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించడానికి రెడీ అవుతున్నారు. తాజాగా మరో కొత్త చిత్రాన్ని ప్రారంభించారు.

అల్లరి నరేష్ హీరోగా అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో ఓ సినిమాని అధికారికంగా ప్రకటించారు. హాస్య మూవీస్ సంస్థ నిర్మాణంలో భాగం పంచుకుంటోంది. ఇది నరేష్ కెరీర్ లో 65వ చిత్రం. Naresh65 అనే వర్కింగ్ టైటిల్ తో శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించి, లాంఛనంగా ప్రారంభించారు. పూజా సెర్మనీకి యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య చీఫ్ గెస్టుగా హాజరయ్యారు. నరేష్ మీద క్లాప్ కొట్టి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. డైరెక్టర్ బాబీ కొల్లి కెమెరా స్విచ్ఛాన్ చేయగా.. దర్శకుడు వీఐ ఆనంద్ ఫస్ట్ షాట్ కి గౌరవ దర్శకత్వం వహించారు. యువ దర్శకులు వశిష్ఠ, రామ్ అబ్బరాజు, విజయ్ కనకమేడల స్క్రిప్ట్ అందించారు. హరీష్ శంకర్ తో సహా పలువురు సినీ ప్రముఖులు ఈ వేడుకలో సందడి చేశారు. (అక్కినేని వారసుడి 16 ఏళ్ల సినీ ప్రయాణం.. నాగ చైతన్య కెరీర్ ను మలుపుతిప్పిన సినిమాలు ఇవే!)

దిల్ రాజు, హరీష్ శంకర్ కలిసి నిర్మించిన %ATM% వెబ్ సిరీస్ ని డైరెక్ట్ చేసింది ఆయనే. అంతకముందు శర్వానంద్ తో 'రాధ' అనే సినిమా చేశారు. ఇప్పుడు అల్లరి నరేష్‌తో డిఫరెంట్ కాన్సెప్ట్ మూవీని తెరకెక్కించడానికి రెడీ అయ్యారు. ఇది కామెడీతో కూడిన మిథికల్ ఎంటర్‌టైనర్ అని సమాచారం. అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై సుప్రియ యార్లగడ్డ, రాజేష్ సంయుక్తంగా నిర్మించనున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం సమకూర్చనున్న ఈ చిత్రానికి చోటా కె ప్రసాద్ సినిమాటోగ్రఫీ నిర్వహించనున్నారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహిస్తారు. త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రధాన నటీనటుల వివరాలను రాబోయే రోజుల్లో వెల్లడిస్తారు.

# రిలీజుకు ముందే తెలిసిపోయింది



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా సుకుమార్ బండ్రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా '1 – నేనొక్కడినే'. 2014 సంక్రాంతికి వచ్చిన ఈ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్.. బాక్సాఫీస్ దగ్గర ఆశించిన విజయాన్ని సాధించలేదు. కమర్షియల్ సినిమా ఫార్మాట్‌కు పూర్తి భిన్నంగా, ఒక ప్రయోగాత్మక కథాంశంతో ఈ చిత్రం రూపొందించబడింది. కాకపోతే ఆనాటికి మహేష్ నుంచి అలాంటి సినిమా ఊహించని ప్రేక్షకులు కాస్త నిరాశ చెందారు. టీవీల్లోకి వచ్చిన తర్వాత ఈ మూవీకి విపరీతమైన ఆదరణ దక్కింది. దీంతో కల్ట్ క్లాసిక్‌గా నిలిచిపోయింది. అయితే ఈ సినిమా వర్కౌట్ అవ్వదని తనకు ముందే తెలుసని నిర్మాత అనిల్ సుంకర తెలిపారు.

'1: నేనొక్కడినే' చిత్రాన్ని 14 రీల్స్ బ్యానర్ పై అనిల్ సుంకర, రామ్ ఆచంట, గోపీ ఆచంట కలిసి భారీ బడ్జెట్ తో నిర్మించారు. 70 కోట్ల పెట్టుబడి పెట్టారనే టాక్ ఉంది. అప్పటికి ఇది టాలీవుడ్ లో అత్యధిక బడ్జెట్ మూవీ. భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్రానికి మిశ్రమ స్పందన రావడంతో నిర్మాతలకు నష్టాలు వచ్చాయి. అనిల్ సుంకర ఇటీవల ఓ ఇంటర్వ్యూలో '1: నేనొక్కడినే' ఫ్లాప్ పై స్పందించారు. ఆ సినిమా వర్కౌట్ కాదనే విషయం తనకు విడుదలకు మూడు నెలల ముందుగానే అనిపించిందని అన్నారు.

"1: నేనొక్కడినే రిలీజుకు 3 నెలల ముందు నేను సినిమా చూశాను. ఇనిషియల్ స్టేజ్ లో ఈ మూవీ స్టోరీ వేరు. తర్వాత మెల్లగా కథలో మార్పులు ఛేంజెస్ జరుగుతూ వచ్చాయి. ఆ టైములో నేను 'యాక్షన్' 3డీ మూవీని డైరెక్ట్ చేస్తున్నాను. నేను ఆ సినిమాపై ఎక్కువ కాన్సన్ట్రేట్ చేశాను. ఇక్కడ రామ్ – గోపీ చూసుకునేవారు. హానెస్ట్ చెప్పాలంటే రిలీజుకు ముందు సినిమా చూసినప్పుడే నాకు డౌట్ కొట్టింది. ఎందుకంటే నేను మహేష్ ని డిఫరెంట్ గా చూస్తాను. ఆయనకు ఒక డిసీజ్ ఉండటం నేను చూడలేను. మహేష్ ని నేను అలా చూడలేను కాబట్టి నాకు నచ్చలేదేమో అనుకున్నాను. సుకుమార్ సినిమాలు అలానే ఉంటాయి కదా.. వర్కౌట్ అవుతుందేమోలే అని నన్ను నేను సమాధాన పరుచుకున్నాను"



# సైమా ఈవెంట్‌లో చీరకట్టుతో మైమరపించిన శ్రీవల్లి

సౌత్ ఇండియా ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ 2025 దుబాయి నగరంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా తొలిరోజు కన్నడ, తెలుగు చిత్రాలకు అవార్డులు ప్రకటించారు. రెండోరోజు తమిళం, మలయాళం చిత్రాలకు అవార్డులు ప్రదానం చేయనున్నారు. తెలుగు చిత్రాల విషయానికొస్తే పుష్ప 2, కల్కి 2898ఏడీ చిత్రాలు డామినేట్ చేసేశాయి. 'పుష్ప 2' సినిమాకు గాను ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా రష్మిక మందానా , ఉత్తమ దర్శకుడిగా సుకుమార్, ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్ అవార్డులు అందుకున్నారు. 'కల్కి 2898ఏడీ' మూవీ ఉత్తమ చిత్రంగా, అందులో అశ్వత్థామగా నటించిన అమితాబ్ బచ్చన్‌కి ఉత్తమ సహాయ నటుడిగా, అన్నాబెన్‌కి ఉత్తమ సహాయనటి అవార్డులు దక్కాయి. ఇదే చిత్రంలో ప్రతి నాయకుడిగా నటించిన కమల్‌హాసన్‌కి ఉత్తమ విలన్‌గా అవార్డు దక్కింది. సైమా వేడుకల సందర్భంగా తారల తళుకులతో దుబాయి నగరం మోతెక్కిపోయింది. ఈ క్రమంలోనే నేషనల్ క్రష్ రష్మిక మందానా చీరలో తళుక్కుమంది. ఎక్కువగా మోడ్రన్ డ్రెస్సుల్లోనే కనిపించే రష్మిక ఈసారి సంప్రదాయ సొగసులతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఎరుపు, బంగారు రంగుల మేళవింపుతో రూపొందించిన అద్భుతమైన చీరలో రష్మిక పాలరాతి బొమ్మలా తన అందచందాలతో ఆకట్టుకుంది. రెడ్ కార్పెట్‌పై రష్మిక అడుగుపెట్టిన క్షణం నుంచి ఆమెను చూసేందుకు అభిమానులు, తమ కెమెరాల్లో బంధించేందుకు ఫోటోగ్రాఫర్లు తెగ హడావుడి చేశారు. తన సౌందర్యానికి తగినట్లుగా జుట్టును కూడా సింపుల్ స్టైల్‌లో అలంకరించుకుని అసలైన దక్షిణాది సంప్రదాయం, ఆధునికత కలబోసిన లుక్‌లో రష్మిక అందరినీ మెస్మరైజ్ చేసింది. సాదాసీదా చీరలో కూడా ఎంత అందంగా కనిపించవచ్చో నేషనల్ క్రష్ నిరూపించింది. సైమా వేడుకలో ఎంతోమంది హీరోయిన్లు, స్టార్లు తమ ప్రత్యేకమైన స్టైల్స్‌లో కనిపించినా రష్మిక మాత్రం సంప్రదాయ చీరలో మెరిసి అందరి దృష్టినీ దోచేసింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో రష్మిక చీర లుక్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. దీంతో నెటిజన్లు 'దేవతలా కనిపిస్తోంది, చీరలో కూడా రష్మిక ఇంత బాగుంటుందా.. అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తం మీద సైమా 2025 ఈవెంట్లో రష్మిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'పుష్ప 2'లో శ్రీవల్లిగా మెప్పించిన రష్మిక ఆ చిత్రానికి గాను ఉత్తమ నటిగా సైమా అవార్డు అందుకుంది. ఇటీవలే 'కుబేర'తో ప్రేక్షకుల ముందుకొచ్చి హిట్టు అందుకున్న రష్మిక ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఆమె చేతిలో మైసా, థామా, ది గర్ల్‌ఫ్రెండ్, వీడీ14తో పాటు అల్లు అర్జున్, అట్లీ మూవీలోనూ కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే రాఘవ లారెన్స్ తీయబోయే 'కాంచన 4'లో దెయ్యంగా నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# అనుష్కకి షాకిచ్చిన 'ఘాటి'.. మొదటిరోజే దారుణమైన కలెక్షన్లు

అనుష్క శెట్టి , విక్రమ్ ప్రభు కీలక పాత్రల్లో నటించిన ' ఘాటి ' చిత్రం శుక్రవారం (సెప్టెంబర్ 5) ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొనగా తొలిరోజే మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకుంది. . తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదలైన ఈ చిత్రం ఆశించినంతగా ఆకట్టుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో తొలిరోజే కలెక్షన్లలో గట్టి షాక్ తగిలింది. 'ఘాటి' చిత్రానికి తొలి రోజు కనీసం రూ.10కోట్ల కలెక్షన్లు వస్తాయని మేకర్స్ అంచనా వేయగా అవన్నీ తలక్రిందులయ్యాయి. కానీ ఇండియాలో కేవలం రూ.2కోట్ల నెట్ మాత్రమే వసూలైనట్లు సాక్‌నిల్ రిపోర్ట్ వెల్లడించింది. వరల్డ్ వైడ్‌గా ఈ చిత్రం రూ.4కోట్ల గ్రాస్ మాత్రమే వసూలు చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

అన్ని షోలలో 30.50 శాతం ఆక్యుపెన్సీతో బలమైన మార్క్ చూపించింది. ఇది ఈవెనింగ్, నైట్ షోలలో 35శాతం నమోదైంది. మరోవైపు విజయవాడలో 21.75శాతం ఆక్యుపెన్సీ కనిపించగా, బెంగళూరులో 11.75శాతం మాత్రమే నమోదైంది. ఇది చెన్నైలో 28శాతంగా నమోదైంది. మిగిలిన భాషల్లో 'ఘాటి'కి ప్రేక్షకులు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. తెలుగు తప్ప మిగతా అన్ని భాషల్లోనూ తొలిరోజు పూర్ కలెక్షన్లు కనిపిస్తున్నాయి.

మేకర్స్ ఖర్చుకు వెనుకాడకుండా దీన్ని నిర్మించింది. మొత్తంగా చూసుకుంటే ఈ చిత్రానికి రూ.50 కోట్ల బడ్జెట్ అయింది. ఇక బిజినెస్ విషయానికొస్తే.. నైజాంలో రూ.8 కోట్లు, ఆంధ్రాలో రూ.10 కోట్లు, సీడెడ్‌లో రూ.5 కోట్లు కలుపుకొని తెలుగు రాష్ట్రాల్లో మొత్తం రూ.23 కోట్ల వ్యాపారం జరిగింది. తమిళనాడులో రూ.9 కోట్లు, కర్ణాటక, కేరళ కలిపి రూ.5కోట్లు, నార్త్‌లో రూ.5కోట్లు బిజినెస్ జరిగింది. ఓవర్సీస్‌కి మరో రూ.10కోట్లు వచ్చాయి. ఇలా ప్రపంచ వ్యాప్తంగా రూ.52 కోట్ల వరకు ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగిందన ట్రేడ్ పండితులు తెలుపుతున్నారు. ఇలా వరల్డ్ వైడ్‌గా రూ.52 కోట్ల బిజినెస్ జరిగింది. దీంతో బ్రేక్ ఈవెన్ కావాలంటే రూ.55 కోట్ల నెట్, రూ.100 కోట్ల గ్రాస్ వసూలు చేయాలని ట్రేడ్ వర్గాలు విలువ కట్టాయి. అయితే 'ఘాటి'కి తొలిరోజు వచ్చిన కలెక్షన్లు చూస్తుంటే ఈ మూవీ బ్రేక్ ఈవెన్ అవుతుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.





# హ్యాట్రిక్ కోసం పెద్ద ప్లానింగే!

తెలుగు సినిమా పాన్ ఇండియా రేంజులో బ్లాక్‌బస్టర్లు కొడుతుండటంతో ఇతర భాషల హీరోలు సైతం ఇక్కడి సినిమాల్లో నటించేందుకు ఉత్సాహపడుతున్నారు. మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ ఇప్పటికే మహానటి, సీతారామం, లక్కీభాస్కర్ వంటి చిత్రాల్లో నటించి తెలుగువాడిగా మారిపోయాడు. అదే బాటలో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ సైతం ఇక్కడి డైరెక్టర్లతో వరుస చిత్రాలు చేస్తున్నాడు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో 'సార్'తో హిట్టు కొట్టిన ధనుష్, ఇటీవలే శేఖర్ కమ్ముల డైరెక్షన్లో వచ్చిన 'కుబేర'తో మరో హిట్ అందుకున్నాడు. ప్రస్తుతం తమిళంలో తన స్వీయ దర్శకత్వంలో 'ఇడ్లీ కడై' మూవీలో నటిస్తోన్న ధనుష్ చేతిలో మరికొన్ని ప్రాజెక్టులు సైతం ఉన్నాయి. ఇంత బిజీలోనే ఆయన మరో తెలుగు డైరెక్టర్‌తో నటించేందుకు సిద్ధమవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,